www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

జగిత్యాల

గురువారం | 24-8-2017

విద్యారంగ సమస్యలు

పరిష్కరించాలి

- కేజీ టూ పీజీ ఉచిత విద్య అందించాలి
- ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
- జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

- జగిత్యాల టౌన్ 3



జగిత్యాలలో ధర్నా చేస్తున్న విద్యార్థులు



మాట్లాడుతున్న ఎంపీ బాల్క సుమన్

ప్రాజెక్టులపై

కాంగ్రెస్ అభాండాలు

- ప్రాజెక్టులపై కేసులు వేసిన నీచ చరిత్ర వారిది..
- ప్రజాభిప్రాయ సేకరణ చేస్తే బల ప్రదర్శన అంటారా..
- కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం ధనయజ్ఞంగా మార్చారు
- పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్

8

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

రూ.కోటితో చీటీల వ్యాపారి పరార్

- లబోదిబోమంటున్న బాధితులు
- ఇంటి ఎదుట ఆందోళన
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

7

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల



పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితులు

మొక్కల పెంపకం

సామాజిక బాధ్యత

- అక్రమంగా గోవులను తరలిస్తే చర్యలు
- గోసంరక్షణ కోసం జిల్లాలో ఐదు చెక్‌పోస్టులు

- జగిత్యాల రూరల్ 6

పంప్‌హౌస్ పనులు

వేగవంతం

- అక్టోబర్‌లోగా పనులు పూర్తి చేయాలి
- అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలి
- జిల్లా కలెక్టర్ డా.శరత్



కొడిమ్యాలలో పంప్‌హౌస్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఆర్డీవో

-కొడిమ్యాల 9

ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులకు సాగునీటి కోసం ఏటా ఎదురు చూపులు తప్పడం లేదు. కాలువలు మరమ్మతులకు నోచుకోక లక్ష్యం మేరకు సాగునీరు అందడం లేదు. ఎక్కడికక్కడ పగుళ్లు చూపి కొన్నిచోట్ల నీరంతా వృథాగా పోతోంది. చివరి భూములకు నీరందక బీడుగా మారుతున్నాయి. సిబ్బంది లేక పోవడంతో కాలువలపై పర్యవేక్షణ లేకుండా పోయింది. కాలువల మరమ్మతుల కోసం ప్రభుత్వం 890కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దీనికి తోడు ప్రాజెక్టుకు పూర్వవైభవం తెచ్చేందుకు 'పునరుజ్జీవం' కార్యక్రమం చేపట్టి 1000కోట్ల రూపాయలను మంజూరు చేశారు.



జగిత్యాల మండలంలోని చల్‌గల్ వద్ద గండి పడిన కాలువ

ఏటా ఎదురు చూపులే..!



జగిత్యాల మండలం తాటిపెల్లి వద్ద దెబ్బతిన్న కాలువ

- సాగునీటి కోసం ఆయకట్టు రైతుల ఇబ్బందులు
- మరమ్మతులకు నోచుకోని కాలువలు
- చివరి భూములకు అందని నీరు
- సిబ్బంది లేక పర్యవేక్షణ కరువు
- ఎస్సారెస్పీ కాలువల మరమ్మతుల కోసం రూ.890 కోట్లు మంజూరు

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

మధ్య పేజీల్లో...

ఓవర్‌లోడ్‌తో వెళ్లే ఇసుక లారీలపై

చర్యలు తీసుకుంటాం...

● సూర సైదులు, భూగర్భ గనుల శాఖ జిల్లా అధికారి, రాజన్న సిరిసిల్ల జిల్లా



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో ఓవర్‌లోడ్‌తో వెళ్లే ఇసుక లారీల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, కొదురుపాక వద్ద చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి అధికారులను నియమించామని జిల్లా భూగర్భ గనుల శాఖ జిల్లా అధికారి సూర సైదులు'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాలుగు గ్రానైట్ క్వారీలు పనిచేస్తున్నాయని, అన్‌లైన్‌లో అనుమతులు మంజూరు చేయడంతో పాటు గ్రానైట్ రవాణా కూడా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ భూముల్లో అభివృద్ధి పనుల కోసం తీస్తున్న మట్టికి కాంట్రాక్టర్ నుంచి రూ. 25 క్యూబిక్ మీటర్ చొప్పున సీనరేజ్ నిధులను వసూలు చేస్తున్నామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఇసుక క్వారీలు ఎన్ని కొనసాగుతున్నాయి ?

అధికారి: ప్రస్తుతం మానేరు వాగులో ఆరు ఇసుక క్వారీలు పనిచేస్తున్నాయి. ఇందులో చీర్లవంచ, చింతల్‌ఠాణా, కొడుముంజ, అనుపురం శాభాష్‌పల్లె, తాడూర్ ఇసుక క్వారీల నుంచి భారీ, చిన్న నీటి పారుదల శాఖలో కొనసాగే పనులతో పాటు డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఇసుకను అందిస్తున్నాం. సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలలో కొనసాగే పనులకు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఓవర్‌లోడ్ ఇసుక లారీల రవాణాపై దృష్టిసారించారా ?

అధికారి: జిల్లాలోని ఇసుక క్వారీల నుంచి ప్రభుత్వ పనులతో పాటు ప్రైవేటు పనులకు తరలిస్తున్న ఇసుక లారీలను నిత్యం తనిఖీలు చేస్తున్నాం. 9 నెలల వ్యవధిలో 450 లారీల యజమానులపై కేసులు నమోదు చేయడంతో పాటు రూ. కోటి మేర నష్టపరిహారం వసూలు చేశాం. ఇసుక క్వారీలలోనే ఓవర్‌లోడ్ ఇసుక పోయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. క్వారీల వద్ద వివిధ ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపట్టే కంపెనీలకు చెందిన సూపర్‌వైజర్లను నియమించి పరిమితికి మించిన ఇసుకను తీసుకపోకుండా చర్యలు తీసుకుంటున్నాం

ఆంధ్రజ్యోతి: జిల్లాలో మైనింగ్ చెక్‌పోస్ట్‌లు ఎన్ని ఉన్నాయి?

అధికారి: జిల్లాలో ఇసుక ఆక్రమ రవాణాతో పాటు ఓవర్‌లోడ్‌లను నియంత్రించేందుకు గతంలో ఉన్న చెక్‌పోస్ట్‌లను రెవెన్యూ అధికారులు, పోలీసులు తీసివేశారు. ప్రస్తుతం మైనింగ్ శాఖ నుంచే బోయిన్‌పల్లి మండలం కొదురుపాకలో చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశాం. పోలీస్ చెక్‌పోస్ట్‌లోనే మైనింగ్ సిబ్బంది ఉంటున్నారు. త్వరలోనే కంటైనర్‌నుఏర్పాటు చేసి పూర్తి స్థాయి చెక్‌పోస్టను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో గ్రానైట్ క్వారీలు, క్రషర్‌లు ఎన్ని ఉన్నాయి ?

అధికారి: జిల్లాలో నాలుగు గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. గ్రానైట్‌ను తరలించేందుకు ఆన్‌లైన్‌లోనే అనుమతులు తీసుకుంటే వాటి ఆధారంగా మైనింగ్ శాఖ నుంచి అనుమతులను అందిస్తున్నాం. అనుమతుల్లో ఉన్న దాని ప్రకారమే గ్రానైట్‌ను తరలించాలి. జిల్లాలో తొమ్మిది క్రషర్‌లు పనిచేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్‌లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం.



● పెంపుడు జంతువులతో ప్రబలుతున్న వ్యాధులు

● విశ్వాసానికి మారుపేరుగా నిలుస్తున్న శునకాలు

ముద్దొచ్చే జంతువులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : మనుషులకు, జంతువులకు మధ్య విడదీయరాని బంధమే ఉంటుంది. పశువులు వ్యవసాయ రంగంలో తోడుగా నిలిస్తే, కోళ్లు, పక్షులు, కుక్కలు విశ్వాసానికి మారుపేరుగా కుటుంబంలో మనుషులుగా కలిసిపోతాయి. కోళ్లు, పక్షుల వల్ల కొన్ని వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పెంపుడు జంతువుల వల్ల వచ్చే కొన్ని వ్యాధుల గురించి తెలుసుకుందాం.

● మైకోబ్యాక్టీరియం ఏవీఎం

మైకోబ్యాక్టీరియం ఏవీఎం అనే బ్యాక్టీరియా వల్ల పక్షి జాతుల్లో క్షయ వ్యాధి ప్రబలుతుంది. పెంపుడు జంతువుల్లో ఉండే ఏవీయన్ ట్యూబర్ క్యులోసిస్‌తో బ్యాక్టీరియాలు మనిషికి ప్రమాదభరితమైన అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ఇంట్లో క్షయ వ్యాధిగ్రస్థులు ఉంటే కోళ్లు, పక్షులను పెంచవద్దు.

● హిస్టోప్లాస్మసిస్ వ్యాధి

హిస్టోప్లాస్మసిస్ వ్యాధి పక్షులు, కోళ్లకు చెందిన ఎరువు అధికంగా ఉండే నేలలో ఒక రకమైన ఫంగస్ ద్వారా వస్తుంది. ఈ వ్యాధి పక్షులకు సోకదు. మనుషులకు, కుక్కలు, పిల్లులు, పశువులు, గొర్రెలు, గుర్రాలకు సోకుతుంది. మనుషులలో జలుబు, జ్వరం, పొడి దగ్గు వస్తాయి.

● క్రిస్టో కోకోసిస్

కోళ్ల గబ్బిలాల రెట్ట ఉన్న ప్రదేశాల్లో పని చేసే వారు మాస్కులు ధరించాలి. క్రిస్టో కోకోసిస్ అనేది కూడా కోళ్లు, పక్షుల ఎరువు అధికంగా ఉండే నేలల్లో ఫంగస్ ద్వారా పెరిగి గాలి ద్వారా మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. రెట్టను పావురాల గూడులను సమీపించినప్పుడు వ్యాధి మనుషులకు వచ్చే ప్రమాదం ఉంది.

● ఏవియన్ ఇన్‌ఫ్లూంజా..

ఇది వైరస్ వల్ల బర్ట్ ఫ్లూ లాగా ఉంటుంది. అడవి పక్షులు తమపేగుల్లో ఉంచుకుని సంచరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చేస్తాయి. ఈ వైరస్ వల్ల వాటికి ఎలాంటి హాని జరుగదు. కోళ్లు, బాతులు, టర్కీ కోళ్ల వంటి పెంపుడు పక్షులకు ఈ వైరస్ ప్రాణాంతకంగా ఉంటుంది. ఈ వ్యాధికి మనుషులు గురైతే జలుబు, జ్వరం, శ్వాసతీసుకోవడం కష్టంగా మారుతుంది. జ్వరం ఉండడంతో పాటు కండరాల నొప్పులు, తలపోటు, దగ్గు కూడా వస్తుంది.

● క్లమేడియాస్జికై

క్లమేడియాస్జికై అనేది బ్యాక్టిరియాను పోలిన ఒక సాధారణ జీవి, ఇది ప్రపంచవ్యాప్తంగా వంద పక్షి జాతుల్లో వ్యాధిని కలిగిస్తుంది. పక్షుల్లో చిలుకలు, వంగిన ముక్కు కలిగిన వాటికి వస్తాయి. స్మాల్‌ఎలోనెల్లోసిస్ బ్యాక్టిరియా వల్ల వచ్చే వ్యాధి. కలుషితమైన కోడి గుడ్డు, మాంసం సరిగా ఉడకకపోవడం వల్ల ఈ వ్యాధి మనుషులకు వస్తుంది. పసిపిల్లల్లో ఈ వ్యాధి తీవ్ర అస్వస్థతకు గురవుతుంది.



ముందస్తుగా టీకాలు వేయించాలి...

డాక్టర్ అంజిరెడ్డి, పశు వైద్యాధికారి



పెంపుడు జంతువులకు ముందస్తుగా టీకాలు వేయించాలి. దీంతో గాయపర్చిన ప్రమాదం సంభవించదు. పెంపుడు జంతువులను నిత్యం శుభ్రంగా ఉంచాలి. కొన్ని పెంపుడు జంతువుల వల్ల ఏర్పడిన బ్యాక్టీరియాలు మనిషిలో అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ఇంట్లో క్షయ వ్యాధిగ్రస్తులు ఉంటే కోళ్లు, పక్షులను పెంచవద్దు. అస్తమా వ్యాధిగ్రస్థులు పెంపుడు జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాటి నుండి వెలువడే చిన్న చిన్న క్రిములు తీవ్ర అస్వస్థతకు గురి చేస్తాయి.

కోరుట్ల సాయి ఆలయ సమాచారం

నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20



అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

చారెడు జీతం.. బారెడు పని...

మల్లారపు పురుషోత్తం, టీపీటీఏఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు



ఉద్యోగి వాయిస్

సిరిసిల్లటౌన్: కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలి. కేజీబీవీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చారెడు జీతామిచ్చి బారెడు పని చేయించుకుంటున్నారు. పదో పీఆర్‌సీ ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది వేతనాలు పెంచాలి. విద్యాశాఖలోని మహిళ ఉపాధ్యాయులకు వర్తించే ఆకస్మిక సెలవులు 20, ప్రత్యేక ఆకస్మిక సెలవులు వర్తింప జేయాలి. వేతనంతో కూడిన ఆరు నెలల ప్రసూతి సెలవును మంజూరు చేయాలి. ఉచిత వైద్యం కోసం హెల్త్‌కార్డులు జారీ చేయాలి. వేసవి సెలవుల్లో వేతనాలను చెల్లించాలి. ఆది వారం, ఇతర సెలవు రోజుల్లో పనిచేసిన వారికి మరుసటి రోజు సెలవు ఇవ్వాలి. స్పెషల్ ఆఫీసర్లను, ఉపాధ్యాయులను, సిబ్బందిని రెగ్యూలర్ చేయాలి. రాష్ట్రంలో 6 నుంచి 10వ తరగతి వరకు కేజీబీవీను నిర్వహిస్తున్నారు. మూడు తరగతుల నిర్వాహణకు ఇచ్చే జీతాల డబ్బుతో ఐదు తరగతులు నిర్వహించి ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి తక్కువ జీతాలను చెల్లిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లోని కేజీబీ వీల వేతనాల కంటే మన రాష్ట్రంలోనే వేతనాలు చాలా తక్కువ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 9, 10 తరగతులకు నిర్వహణకు అవసరమైన డబ్బును అదనంగా కేటాయించినట్లయితే ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు మొరుగైన జీతాలు చెల్లించవచ్చు.

మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. శరత్

జగిత్యాల రూరల్ : మొక్కలు నాటాలని, నాటిన మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. శరత్ పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లక్ష్యం కోటి 32లక్షలకుగాను 78లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ ప్రవేశం, నిష్క్రమణకు ముందు రెండు, మూడు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఇటువంటి కార్యక్రమం ఎక్కడ లేదని తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ఇది శుభదాయకమన్నారు. జిల్లాలో 125 నర్సరీల ద్వారా జిల్లాకు కావాల్సిన మొక్కలను ఇక్కడే పెంచామన్నారు. డిమాండ్ మేరకు ఏఏ రకాల మొక్కలు కావాలో వాటిని నర్సరీల్లో పెంచి అందజేస్తున్నామన్నారు. హరిత రక్షణదళం ఏర్పాటు చేశామని, ఇది ప్రజలతో కూడిన దళమని అలాగే హరితహారం కార్యక్రమంలో పూర్తిగా నిమగ్నం కావాలని, బాధ్యత తీసుకుని మొక్కలు కాపాడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్ష్మీపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు.



గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటుతున్న కలెక్టర్

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పట్టించుకోవడం లేదు

● కలెక్టర్‌కు విన్నవించిన మహిళ..

జగిత్యాల మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో మొక్కలు నాటడానికి వచ్చిన కలెక్టర్ శరత్ గ్రామంలో కేసీఆర్ కిట్ పనితీరుపై మహిళా సంఘాలను అడిగి తెలుసుకున్నారు. చాలా మంది కేసీఆర్ కిట్‌పై అవగాహన లేదని కలెక్టర్ తెలిపారు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాజమణి అనే మహిళా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పట్టించుకోవడం లేదని అందుకే చాలా మంది వైద్యులపై నమ్మకం లేక ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసవం పొందుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లింది.

● ఇబ్బందులకు గురిచేస్తే శాఖాపరమైన చర్యలు

కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో అనుకోకుండా అనివార్య కారణాల వలన ఒకటి రెండు చిన్న చిన్న పొరబాట్లు జరుగవచ్చునని కావాలని ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరేందర్, సర్పంచి పన్నాల సరితాతిరుపతి రెడ్డి, తహసీల్దార్ మధసూదన్, ఎంపీడీవో శ్రీలతారెడ్డి, చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ గంగారెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వైన్‌ఫ్లూ బాధితుడికి సర్కారు సాయం

● కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల చొరవతో ఆర్థిక సహాయం



కోరుట్ల: స్వైన్ ఫ్లూ బాధితుడికి సర్కారు సాయం అందిస్తోంది. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చొరవతో ఆర్థిక సహాయం అందిస్తోంది. స్వైన్ ఫ్లూతో హైదరాబాద్‌లోని యశో ద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్డుకు చెందిన ఎక్కల్‌దేవీ ప్రకాశ్‌కు ప్రభుత్వం అపన్నహస్తం అందిస్తోంది. ప్రకాశ్ వారం రోజులుగా హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో స్వైన్ ఫ్లూతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. ఆర్థికంగా లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం కేసీఆర్ ఆర్థిక సహాయాన్ని అందించడానికి ముందుకు వచ్చారు.

ఇప్పటి వరకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.4 లక్షలను ప్రభుత్వం అందించింది. అంతకముందు కుటుంబ సభ్యులు ఖర్చు చేసిన మరో రూ. 4 లక్షలను సైతం సీఎం సహాయనిధి కింద అందించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. మరో వారం రోజులు చికిత్సను అందిస్తే ప్రకాశ్ కోలుకుంటాడని ఆసుపత్రి వైద్యులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రకాశ్‌కు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అండగా ఉంటారని పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన నిధులు విడుదలచేసిన సీఎం కేసీఆర్, సహకరించిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

గణపతి మండపాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి

● ట్రాన్స్‌కో డీఈ కిష్టయ్య

జగిత్యాల అర్బన్: జగిత్యాల డివిజన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులుఅనుమతి లేకుండా విద్యుత్‌ను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాన్స్‌కో డీఈ కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నిర్వాహకులు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్‌ను తీసుకోవాలని, అనాధికారికంగా విద్యుత్‌ను వినియోగించుకొని ప్రమాదాలకు తావుఇవ్వవద్దని కోరారు. కిలోవాట్‌కు రూ.1406, 1.5 కిలో వాట్ వరకు 2085, 2 కిలోవాట్ వరకు రూ.2745, 2 కిలో వాట్‌లపైన రూ.4,151, అపై లోడ్‌ను బట్టీ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్రమాలిక్

● జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

జగిత్యాల టౌన్ : విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎండీ అక్రమాలిక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమాలిక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రైవేట్ విద్యాసంస్థలలో కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించి పేద విద్యార్థులు చదువుకునేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని పేర్కొన్నారు. హాస్టల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి జిల్లాలో స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టళ్ల సంఖ్య పెంచేలా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి అంద జేశారు.

గోవులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

● ఎస్పీ అనంత శర్మ

వెల్గటూర్: గోవులను అక్రమంగా తరలించినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అనంత శర్మ హెచ్చరించారు. బుధవారం రాజారాంపెల్లిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బక్రీద్, గణేష్ నవరాత్రులు ఒకేసారి వస్తున్నందున గోవులను నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. దూర ప్రాంతాలకు మూగ జీవాలను ఒక వాహనంలో 8 కన్నా ఎక్కువ తరలించకూడదని అన్నారు. ఒక వాహనంలో అధిక సంఖ్యలో మూగ జీవాలను తరలిస్తే డ్రైవర్‌పై, వాహన యజమానులపై కేసులు పెడతామని అన్నారు. బక్రీద్ లోపు ఎట్టి పరిస్థితిలో ఆవులను అమ్మవద్దని పేర్కొన్నారు. ఒక వేళ ఎవరైనా అమ్మినట్లు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, గాజుల మల్లేశం, పశువుల వ్యాపారస్తులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అనంత శర్మ

ఆంధ్రజ్యోతి

4

ధర్మపురి

గురువారం 24 ఆగస్టు 2017

ధర్మపురి, బుగ్గారం, పెగడపల్లి, గొల్లపల్లి, మల్యాల, కొడిమ్యాల, వెల్గటూర్

రెండు చెరువులను నింపి రైతులను ఆదుకోవాలి

● టీడీపీ ఇన్‌చార్జి జాడి బాల్‌రెడ్డి

ధర్మపురి: గోదావరి నది నుంచి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన పంపుహౌస్ ద్వారా కొసునూర్‌పల్లెకు చెందిన వెంకటమ్మచెరువు, కొత్తచెరువులో నీరు నింపి రైతులను ఆదుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు మండలంలోని కొసునూర్‌పల్లె సమీపంలో గోదావరి నది ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన పంపుహౌస్ నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం బాస్కర్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు ఎండీ అబ్దుల్‌సలీం, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలి

● ఎస్పీ అనంత శర్మ

వెల్గటూర్: అధిక సంఖ్యలో మొక్కలు నాటి ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలని ఎస్పీ అనంత శర్మ పేర్కొన్నారు. బుధవారం మండలం లోని రాజారాంపెల్లి పశువుల వార సంతలో ప్రజా ప్రతినిధులు, పశువుల వ్యాపారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చెట్లు సకల జీవరాశులకు ప్రాణాధారమని, మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఉద్యమ స్ఫూర్తితో అధిక సంఖ్యలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గాజుల మల్లేశం, తుమ్మ రవి, చంద్రారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

● **గోవుల క్రయవిక్రయాలు నిర్వహిస్తే చర్యలు**

గొల్లపల్లి: గోవుల క్రయవిక్రయాలను దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు నిషేధించిన దరిమిలా గోవుల క్రయవిక్రయాలను నిర్వహిస్తే సదరు వ్యక్తుల పై చట్ట పరమైన కఠిన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఎస్పీ అనంత శర్మ హెచ్చరించారు. బుధవారం గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గోవుల నిషేధం పై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించగా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోవులను వివిధ వాహనాల్లో తరలించటం, వాటిని పోషించే నిమిత్తం సైతం ఇతరుల నుంచి కొనుగోలు చేయటం నిషిద్ధమని, గోవులను హించ పెడితే జంతు తరలింపు నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయటంతో పాటు సదరు యజమానులు, నిర్వహకుల పై చర్యలు తీసుకుంటామన్నారు. గోవులు కాకుండా ఇతర కోడేలు, గేదెలను 8కి మించి వాహనంలో తరలించటం కూడా నేరమవుతుందన్నారు. పోలీసు శాఖ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎవరైన గోవుల విక్రయాలు చేపడితే సదరు వ్యక్తులు కొనుగోలు చేసిన గోవులను గోశాలలకు తరలించి వాటిని పోషించే ఖర్చులను భరించాల్సి ఉంటుందన్నారు. కాగా గణపతి నవరాత్రి ఉత్సవాలను, భక్రీద్ పండగలను హిందూ ముస్లింలు ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో భాగంగా ఎస్పీ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎస్పీని స్థానిక ప్రజా ప్రతినిధులు దాసరి మల్లవ్వనారాయణ, ఇప్ప భాగ్యమల్లేశం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ శ్రీనివాస్, ఎస్సై ఉపేంద్ర చారి, ప్రజలు పాల్గొన్నారు.



రాజారాంపెల్లిలో మొక్క నాటుతున్న ఎస్పీ

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కొడిమ్యాల: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మందికి 51వేల రూపాయల చొప్పున లబ్ధిదారులకి కళ్యాణలక్ష్మీ చెక్‌లను బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే శోభ గంగాధర క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆరెస్ నాయకుడు శ్రీనివాస్, ఏలేటి నర్సింహరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, శ్రీనివాస్, మల్లేశం, శివప్రసాదరెడ్డి, నర్సయ్య, హరెందర్, శంకర్, లక్ష్మీనర్సయ్య, పర్శరాములు, సాగర్‌రావు, సురేష్, రాజు, రవిందర్‌రెడ్డి, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

సొన్నాయి వాయిద్యకారుడి సస్పెన్షన్

మల్యాల : ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధిలో సొన్నాయి వాయిద్య కారుడిగా విధులు నిర్వహించే చంద్రమౌళిని ఆలయ ఈవో అమరేందర్ సస్పెండ్ చేశారు. విధులపట్ల నిర్లక్ష్యంతో పాటు తోటి ఉద్యోగులు, భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలతో సస్పెండ్ చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

వాటరింగ్‌ను పరిశీలించిన డీఆర్‌డీవో

మల్యాల : హరితహారం చెట్లకు నీటిని పోసే వాటరింగ్ కార్యక్రమాన్ని గురువారం డీఆర్‌డీవో అరుణశ్రీ మండలంలోని మానాలలో పరిశీలించారు. మొక్కలను నాటే కార్యక్రమాన్ని వేగ వంతం చేయాలని, ప్రతి గురువారం మొక్కలకుఽ నీరందించా లన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ మూర్తి, ఏపీవో లోకేశ్వరి, ఈసీ మనోజ్, సీడీపీవో విజయలక్ష్మి, సర్పంచ్ మరాఠి గంగారెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ స్థాయిని దిగజార్చడం సరికాదు

మల్యాల : ప్రపంచం పొగిడిన మేధావి డాక్టర్ బీఆర్. అంబేద్కర్ స్థాయిని దిగజార్చి సీఎం కేసీఆర్ మాట్లాడారని, అది సరికాదని ఎంపీపీ తైదల శ్రీలత పేర్కొన్నారు. ఎంపీపీ విలేకరులతో మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ అంబేద్కర్‌ను మించిన దళిత నాయకుడని సీఎం అన్నారని, భాగ్యలక్ష్మి వర్మ కూడా గొప్పనేత అని పేర్కొన్నారు. కాని అంబేద్కర్ స్థాయి తగ్గించడమే బాధకర మన్నారు. ఉన్నతస్థానంలో ఉండి ఇలా మాట్లాడటం దారుణమన్నారు.

పాదయాత్ర విజయవంతం ఓర్వలేకనే ఆరోపణలు

మల్యాల : కొడిమ్యాల మండలం పోతారం చెరువును ఎల్లంపెల్లి నీటితో నింపి మల్యాల, కొడిమ్యాల మండలాలకు సాగు, తాగు నీరందించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన మహ పాదయాత్ర విజయవంతం కావడంతో జీర్ణించుకోలేని టీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గురువారం అఖిల పక్షం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పోతాని రవి, రమేష్, బద్దం కిషన్ రెడ్డి, తిరుపతి, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

వెల్గటూర్: మండలం లోని ఎండపెల్లి సబ్ పోస్టాఫీస్ ముందు బుధవారం గ్రామీణ తపాలా ఉద్యోగులు ఒక రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుఎుతూ జీడీఎస్ ఉద్యోగులకు కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని, సివిల్ స్టేటస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ ఖాన్, రాజేశం, అజయ్, మల్లయ్య, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

హరిత హారంలో భాగస్వాములు కావాలి

బుగ్గారం: హరిత తెలంగాణలో అందరూ భాగస్వాములు కావాలని ధర్మపురి పీఏసీఎస్ ఛైర్మన్ బాదినేని రాజేందర్ పిలుపునిచ్చారు. మండలం లోని చిన్నాపూర్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాదం కవిత, నాయకులు కొమురయ్య, ఈవోపీఆర్డీ శ్రీధర్, బీట్ అధికారి శ్రీకాంత్, దాసరి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

వెల్గటూర్: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతలు చేపట్టాలని ఏఎంసీ ఛైర్మన్, కేడీసీసీబీ డైరెక్టర్ రాంమోహన్ రావు పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చెట్ల యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో చంద్రయ్య, ప్రధానోపాధ్యాయుడు భూమయ్య, ఆలయ ఛైర్మన్ నారాయణ రావు, వైస్ ఛైర్మన్ పడిదం నారాయణ, సర్పంచ్‌లు గుండాటి జితేందర్ రెడ్డి, అందుర్తి గంగాధర్, నాయకులు చక్రపాణి, రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మి, గుండం రవి, జగన్ మోహన్ రెడ్డి, రత్నాకర్, సుధాకర్ రావు, రాజేశం, నూనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హరిత మిత్ర అవార్డు గ్రహీతలకు సన్మానం

కొడిమ్యాల : మండలంలోని హరిత మిత్ర అవార్డు గ్రహీతలైన తిర్మాలాపూర్ సింగిల్ విండో ఛైర్మన్ హిమ్మతురావుపేట గ్రామానికి చెందిన పునుగోటి కృష్ణారావు అతని సతీమణి కొడిమ్యాల జడ్పీటీసీ ప్రశాంతి, రాంసాగర్ గ్రామ సర్పంచ్ పుట్ట గంగాధర్‌లను బుధవారం రాంసాగర్ గ్రామస్తులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రశాంతి, ఉప సర్పంచ్ సరిదెన ఆనందరావు, గ్రామ ప్రముఖులు శ్రీరంగారావు, సత్యనారాయణరావు, ఎంపీటీసీలు బలుకం మల్లేశం, ఉపుప చంద్రశేఖర్, గంగుల మల్లేశంయాదవ్, టీఆరెస్ నాయకులు పునుగోటి అంజన్‌రావు, కాసాని లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లలకు ఎంఆర్ టీకాలు

ధర్మపురి: ధర్మపురి పీహెచ్‌సీలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు బుధ వారం మీజిల్స్, ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు శ్రీపతి మాట్లాడుతూ తొమ్మిది నెలల పిల్లల నుంచి 15 ఏళ్ల లోపు వయస్సు ఉన్న వారం దరికి ఈ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి పీఏసీఎస్ ఛైర్మన్ బాదినేని రాజేందర్, వార్డు సభ్యులు బత్తిని మల్లయ్య, బీర్నేని నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పేరుతో డబ్బులు వసూలు నిలిపి వేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నేతలు

ధర్మపురి: వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా విద్యుత్ ఛార్జీల పేరుతో డబ్బుల వసూలు చేయడం నిలిపి వేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ధర్మపురి మండల తహసీల్దార్ నవీన్‌కుమార్‌కు బుధవారం కార్యకర్తలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఉత్సవాలకు అధికారులు విద్యుత్ ఛార్జీలు వసూలు చేయడం బాధకరమన్నారు. డబ్బులు వసూలు హిందువుల మనో భావాల దెబ్బతినే విధంగా ఉన్నట్టు తెలిపారు. హిందువుల పండుగల పట్ల ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తే ప్రజల తగిన గుణపాఠం చెపు తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బండారి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సంగెపు గంగారాం, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు రంగ అశోక్, ఓబీసీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బొల్లారపు లక్ష్మణ్, సాక రాజేందర్, గాజుల రామదాసు, మంత్రి లచ్చన్న, గంధం రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ధర్మపురి: మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనుల కోసం రూ 6.30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని మండల ప్రత్యేక అధికారి మనోహర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నేరెళ్ల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో గల రికార్డులు పరిశీలన చేసి ఉద్యోగుల పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల్లో ధర్మపురి బీసీ బాలుర హాస్టల్‌కు 1.30 లక్షలు, నాగారంగ్రామపంచాయితీ భవనానికి రూ 2.40 లక్షలు, నేరెళ్ల పీస్‌కు 1 20 లక్షలు, నేరెళ్ల జడ్పీహెచ్ఎస్‌కు 50 వేలు, నేరెళ్ల పశు వైద్యశాల భవనానికి రూ 90 వేలు మంజూరు అయ్యాయని ఆయన వివరించారు. ఈ నిధులచే ఆయా గ్రామాల్లో మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆయన సూచించారు. నేరెళ్ల ప్రభుత్వ పాఠశాలలో తాగు నీటి సమస్య ఉందని, వెంటనే మినీ ట్యాంక్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. నేరెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఈశ్వరయ్య, బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లిలో రాంబద్రునిపల్లి వాసుల రాస్తారోకో

పెగడపల్లి: ల్యాగలమర్రి గ్రామస్థులకు తమ శివారు భూమిలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు స్థలం కేటాయింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాంబద్రునిపల్లి గ్రామస్తులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. పెగడపల్లి మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో మొదటి విడతలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు ఎంపిక చేసి, రాంబద్రునిపల్లి శివారులోని రాంబద్రునిపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం నడిచే స్థలంలోనే ఇళ్ల నిర్మాణాలకు గుర్తించారు. దీంతో రాంబద్రునిపల్లి సర్పంచి ఎద్దు మల్లమ్మతో పాటు గ్రామానికి చెందిన నాయకులు, మహిళా సంఘ సభ్యులు ఐదు ట్రాక్టర్లలో మండల కేంద్రానికి చేరుకుని అంబేద్కర్ చౌరస్తాలోని ప్రధాన రహదారిపై మానవహారంలో నిలబడి రాస్తారోకో చేశారు. తమ శివారులో తాము చదును చేసుకున్న స్థలంలో వేరే గ్రామానికి చెందిన వారికి ఇళ్ల నిర్మాణాలకు ఎలా కేటాయిస్తారంటూ ఇళ్ల నిర్మాణాలు చేయమనే హామి ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ ఆందోళన చేశారు. తహసీల్దార్ లక్ష్మారెడ్డి ఎస్సై వెంకట్ రెడ్డితో పాటు మండల ప్రజాప్రతినిధులతో కలిసి రాస్తారోకో వద్దకు చేరుకుని 648 సర్వేనెంబర్ స్థలంతో పాటు ల్యాగలమర్రి శివారులోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి రెండు గ్రామాల ప్రజలతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.



అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం రూపంలో రాస్తారోకో చేస్తున్న రాంబద్రునిపల్లి వాసులు

అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

● మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

మెట్‌పల్లి: ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో అవినీతి, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 13, 14వ వార్డుల్లో వార్డు సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని పలు సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఓ ఖమర్ హైమద్, ఏఈ అరుణ్ కుమార్, సాయి ప్రణీత్, మున్సిపల్ సిబ్బంది శ్రీనివాస్, ఇమ్రాన్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న కమిషనర్ నర్సయ్య

● ఇబ్రహీంపట్నం మండలంలో...

మండలంలోని బండలింగాపూర్‌తో పాటు బర్తీపూర్, వేములకుర్తి గ్రామాల్లో మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయతీల్లో పరిశీలన జరిపారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. ఇటీవల హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. నాటిన మొక్కలను పరిరక్షించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో బండ లింగాపూర్ సర్పంచ్ జంగ గంగస్వామి, ఎంపీటీసీ సభ్యులు గోపు మురళీ, కందరి ప్రతాప్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సుజాత, ఏపీడీ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ శశికుమార్, ఏపీఓ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న కమిషనర్

మెట్‌పల్లిలో ఎన్‌ఎస్‌యూఐ ధర్నా


రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి: నిజాం షుగర్స్ లిమిటెడ్ కర్మాగారాలను డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎన్‌ఎస్‌యూఐ నాయకులు బుధవారం మెట్‌పల్లిలో ధర్నా నిర్వహించారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసం ఎదుట జాతీయ రహదారి రెడ్ క్రాస్ బిల్డింగ్ సమీపంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు మాట్లాడారు. ఎన్‌డీఎస్‌ఎల్ కర్మాగారాలను పునరుద్ధరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అదే విధంగా అర్హులైన వారితో పాటు పాత్రికేయులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు పెంట ప్రణయ్, నాయకులు ఎండీ షకీల్, పూదరి నరేందర్, హర్ష లంక, వంశీ, రాజేందర్, భరత్, హరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'క్లబ్ సేవలను మరింత విస్తరిస్తాం'

మెట్‌పల్లి: లయన్స్‌క్లబ్ సేవలను మరింత విస్తరిస్తామని మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని చావిడి ప్రాంతంలో గల ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో లయన్స్‌క్లవ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవర్ధన మారుతీ, మాజీ అధ్యక్షుడు కోట గంగాజీవన్‌ల పుట్టిన రోజును పురస్కరించుకొని విద్యార్థులకు సీలింగ్ ఫ్యాన్, ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఎంఈఓ కనకతార, లయన్స్‌క్లబ్ ప్రధాన కార్య దర్శి వాసాల వెంకటేశ్, కోశాధికారి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కోట గంగాజీవన్, నాయకులు రాకేశ్, ఆల్ రౌండర్ గంగాధర్, తిరుమల్, మృత్యుంజయం, ఉస్మాన్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'విజ్‌డమ్ స్పేస్'లో హరితహారం

మెట్‌పల్లి: పట్టణంలోని కళానగర్‌లో గల విజ్‌డమ్ స్పేస్ హైస్కూల్‌లో బుధవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సింగిరెడ్డి రాజేందర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లుల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

మెట్‌పల్లి: పట్టణంలోని ఓ రైస్‌మిల్లుల్లో విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. సదరు రైస్‌మిల్లుల్లో పలు రికార్డులను తనిఖీ చేశారు. బియ్యం, వడ్ల నిలువను పరిశీలించారు. రబీకి కావాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. తనిఖీల్లో జగిత్యాల సహాయ పౌరసరఫరా అధికారి స్వామికుమార్, సివిల్ సప్లయి డిప్యూటి తహసీల్దార్ హరికిరణ్‌కుమార్, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ మాధవి పాల్గొన్నారు.

ఘనంగా టీఎంయూ అధ్యక్షుడి జన్మదినం


కేక్ కట్ చేస్తున్న తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు

మెట్‌పల్లి: జగిత్యాల డివిజన్ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు వోరుగంటి రమణారావు జన్మదిన వేడుకలను బుధవారం మెట్‌పల్లిలో టీఎంయూ కార్మికులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని ఆర్టీసీ డిపో ఆవరణలో కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ డిపో కార్యదర్శి రాజన్న, అధ్యక్షుడు రాములు, నాయకులు టీఎస్ రావు, సీహెచ్ శేఖర్, ప్రభాకర్, బలరాం, నాగన్న, శేఖర్, గ్యారేజీ సెక్రటరి ప్రవీణ్, రవి, మురళీధర్, మహేంధర్, సుదర్శన్, పద్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలి


నిర్వాహకులను అభినందిస్తున్న యూత్ సభ్యులు

మెట్‌పల్లి: వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలని మెట్‌పల్లి స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని బోయవాడలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసిన ఉడుత అజయ్, ఉడుత ప్రశాంత్ సోదరులను ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కోట కిరణ్‌కుమార్ మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

● మట్టి విగ్రహాల పంపిణీ

వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ యువసేన ఆధ్వర్యంలో బుధవారం పలువురు నాయకులు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను వినియోగించవద్దని కోరారు.

రేపు విత్తన మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

వినూత్న తరహాలో విత్తన మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి లయన్స్‌క్లబ్ నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహించడానికి అనుగుణంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విత్తన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తుండడం విశేషం . ఈ సందర్భంగా మెట్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వాసాల వెంకటేశ్వర్లులు మాట్లాడారు. ఈనెల 25న ఉచిత విత్తన మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేయనున్నామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

● మట్టి వినాయక ప్రతిమలను పూజించాలి

మెట్‌పల్లి టౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని మెట్‌పల్లి ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు దొంతుల రాజుకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరిగిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాగా పట్టణంలోని చైతన్యనగర్‌లో వాసవి మాత వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీని వేర్వేరు సందర్భాల్లోజరిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం


దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి: మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును పెద్దపల్లిలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ బుధవారం మెట్‌పల్లిలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసం వద్ద జాతీయ రహదారిపై ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. మాజీ మంత్రి శ్రీధర్ బాబును అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్, నాయకులు వాల్గొట్ మహేశ్, పొట్ట ప్రేమ్‌కుమార్, అబ్దుల్ హఫీజ్, ఆకుల ప్రవీణ్, యామ రాజయ్య, డానియల్, డబ్బ శేఖర్, పీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి

మెట్‌పల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం మూడో విడుత కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి - సహదేవ్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో పదకొండో వార్డులో గల ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి - సహదేవ్ మొక్కలు నా టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా, కోఆప్షన్ సభ్యుడు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, నాయకులు బేతు శంకర్, మున్సిపల్ సిబ్బంది సంధ్యారాణి, ముజీబ్ పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న చైర్‌పర్సన్ ఉమారాణి

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి...

హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని చౌలమద్ది గ్రామ సర్పంచ్ వాసాల లక్ష్మీ భూమేశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని చౌలమద్ది గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులు, యువజనులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ వాసాల లక్ష్మీ మాట్లాడారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్, కారోబార్ రాములు, నోడల్ అధికారి నిరంజర్‌రెడ్డితో పాటు పలువురు ఏఎన్ఎంలు, ఐకేపీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా రహిత గ్రామాలకు కృషి

జగిత్యాల రూరల్: గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, జగిత్యాల టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంలో గుడుంబా ఆధారిత కుటుంబాలకు పునరావాస పథకం కింద రూ. 2లక్షల చొప్పున మంజూరయ్యాయి. లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న పిండిగిర్నిని ఆయన బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ రాధా రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ రాధరాజిరెడ్డి, నారాయణ, సురేష్, ధర్మయ్య గౌడ్, గంగారాజం, శేఖర్ రెడ్డి, కిష్టయ్య, స్వామిరెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ కార్యవర్గం

సారంగాపూర్: పీఆర్టీయూటీఎస్ మండల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేముల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనుమల్ల నరేందర్, అసోసియేట్ అధ్యక్షులుగా సుదాకర్ రెడ్డి, భోగ నాగరాణి, ఉపాధ్యక్షుడిగా కొత్త వంశీ, మహిళా ఉపాధ్యక్షురాలిగా రుద్రవరపు దేవరాణి, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మహిళా కార్యదర్శిగా అనూష ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు జితేందర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, నర్సింహా రెడ్డి, రాజు, చంద్రప్రకాశ్, గోవర్ధన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఘాట్ రోడ్డు

- నెర్రలు బారుతున్న సీసీరోడ్డు
- సైడ్ బర్మలు లేకపోవడంతో ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


బీర్‌పూర్ : బీర్‌పూర్ మండల కేంద్రం శివారులో ఉన్న ఘాట్‌రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఘాట్‌రోడ్డుపై వేసిన సీసీరోడ్డు రెండు పాయలుగా విడిపోయి మధ్యలో కయ్య ఏర్పడింది. ఘాట్‌పై నుంచి బీర్‌పూర్‌కు వెళ్లే సీసీరోడ్డు జారుడుగా ఉండడంతో మధ్యలో ఏర్పడిన కయ్యలో పడి ద్విచక్రవాహనదారులకు ఎన్నో సార్లు గాయాలయ్యాయి. బీర్‌పూర్ చిన్న మేరుగా పిలుచుకుంటున్న ఘాట్‌రోడ్డు వద్ద వేసిన సీసీరోడ్డు సైడ్‌బర్మలకు పోసిన నాసిరకం మట్టి కొట్టుకుపోయింది. రోడ్డు ఇరువైపులా కయ్యలు కోసుకపోయి ప్రమాదకరంగా మారిందిం. ఘాట్ రోడ్డుపై ఉన్న మూలమలుపు వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నా ఆర్ అండ్ బీ అధికారులు ఇప్పటి వరకు స్పందించలేదు. అదే మూల మలుపు ద్ద కోళ్ల వ్యాన్ బోల్తా పడింది. ఇటుకలోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ కూడా బోల్తా పడింది. ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అధికారులు స్పందించి మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, సీసీరోడ్డు మధ్యలో ఏర్పడ్డ కయ్యను సిమెంట్ కంకరతో పూడ్చి మట్టితో నింపాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఘాట్ రోడ్డుపై ఏర్పడిన కయ్య

ప్రమాదానికి గురయ్యా..

-రమేష్, మాజీ సర్పంచ్, బీర్‌పూర్



ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఘాట్‌పై ఉన్న సీసీరోడ్డు కయ్యలో పడి గాయపడ్డాను. అధికారులకు ఎన్నోసార్లు విన్నవించాం. వెంటనే పూడ్చి ప్రమాదాలు జరుగకుండా చూడాలి.

రాత్రిపూట ఇబ్బంది

-సుభాష్, టీఆర్ఎస్ నాయకుడు, నర్సింహునిపల్లి



ఘాట్‌రోడ్డుపై కుటుంబ సభ్యులతో రాత్రిపూట వెళ్లాలంటే భయంగా ఉంది. సీసీరోడ్డు కయ్య ప్రమాదకరంగా మారింది. వెంటనే కయ్యను పూడ్చి ప్రమాదాలు జరుగకుండా చూడాలి.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు చెక్

- జిల్లా కేంద్ర ప్రజలకు 5వేల మట్టి విగ్రహాలు
- బల్దియా ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీకి శ్రీకారం



మట్టి విగ్రహాలను ప్రదర్శిస్తున్న చైర్‌పర్సన్

జగిత్యాల టౌన్: ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌కు చెక్ పెట్టేందుకు బల్దియా అధికారులు అడుగు ముందుకు వేశారు. వినాయక చవితి సందర్భంగా ప్రతీ ఒక్కరు వినాయకుడి ప్రతిమను కొనుగోలు ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తారు. రంగు రంగుల విగ్రహాలతో ప్రజలకు హాని కలుగకుండా ఉండేందుకు బల్దియా ఆధ్వర్యంలో 5వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. గురు, శుక్రవారాల్లో జిల్లా కేంద్రంలోని టవర్ వద్ద ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యంలో ఏటా ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. మట్టి విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లదని, పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం మట్టి విగ్రహాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మన్సూర్, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, దుర్గయ్య, క్రిష్ణహరి, శంకర్, కమిషనర్ సంపత్ కుమార్, డీఈ అయూబ్‌ఖాన్, ఏఈ లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎస్‌కె ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, అధ్యాపకులు రాధ కిషన్, రాంకిషన్, చంద్రయ్య, భాస్కర్, చంద్ర శేఖర్, సాయి మధుకర్ పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో అధికారుల తనిఖీలు

రాయికల్: మండలంలోని ఒడ్డెలింగాపూర్, వస్తాపూర్, దావన్‌పెల్లి గ్రామాల్లో అధికారులు బుధవారం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ చంద్రప్రకాశ్, ఎంపీడీవో శివాజీ పాల్గొన్నారు

ఘనంగా రమణారావు జన్మదిన వేడుకలు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలో బుధవారం టీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు, టీఎంయూ గౌరవాధ్యక్షుడు వోరుగంటి రమణారావు జన్మదిన వేడుకలను టీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మిషన్ కాంపౌండ్‌లో 3వ వార్డు కౌన్సిలర్ సిరికొండ పద్మారావు, సింగారావు ఆధ్వర్యంలో పూరిళ్లలో నివాసం ఉంటున్న 20 మంది పేద కుటుంబాలకు దోమ తెరలను పంపిణీ చేశారు. నడిపి గంగారాం, ఇమ్రాన్, రాజేందర్, ప్రవీణ్, ప్రేమ్, ప్రశాంత్, శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేపట్టారు. 30మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. టీఆర్ఎస్ నాయకులు క్యాదాసు నాగయ్య, ఆసుపత్రి సూపరిండెంట్ అశోక్ కుమార్, రక్తనిధి నిర్వాహకులు శంకరయ్య, టీఆర్ఎస్ నాయకులు ముష్కరి బాలాజీ, చిత్తారి మధుకర్, తన్నీరు సత్యంరావు, చింతల గంగాధర్, చేని తిరుపతి, రాజిరెడ్డి, సాయికుమార్, గణేష్, సోయల్, అజిత్ కుమార్, శరత్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న నాయకులు

టీఎంయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్‌డిపోలో రమణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మికులు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీఎంయూ జోనల్ నాయకులు శ్రీనివాస్, బి.ఆర్ రావు, రిజనల్ నాయకులు పాల్గొన్నారు

సారంగాపూర్: నగునూర్‌లో టీఆర్ఎస్ నాయకులు ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడిగా అనిల్



కృతజ్ఞతలు తెలుపుతున్న అనిల్

రాయికల్: టీఆర్ఎస్ రాయికల్ మండల యువజన విభాగం అధ్యక్షుడిగా ఎలిగేటి అనిల్‌ను రెండోసారి నియమించినట్లు టీఆర్ఎస్ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా రమేష్, తొగిటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బెక్కెం తిరుపతి, సహాయ కార్యదర్శిగా కృష్ణ, చాంద్‌పాషా, కోశాధికారిగా సురతాని మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా జలంధర్, అంజిత్, సాయి, బెజ్జంకిసాయిని నియమించారు. ఈ సందర్భంగా ఎంపీ కవిత, సంజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు తిరుపతికి అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలో మట్టి గణపతుల తయారీ



గణపతులను తయారు చేస్తున్న విద్యార్థులు

జగిత్యాల రూరల్: జగిత్యాల మండలంలోని తిప్పన్నపేట అనుబంధ గ్రామమైన గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో నేషనల్ గ్రీన్ కోర్‌లో భాగంగా బుధవారం విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేశారు. కాలుష్య నివారణ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో భాగంగా కార్యక్రమం చేపట్టినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. మట్టి వినాయకులతో కాలుష్యానికి ముప్పు వాల్లిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఏంలు అనిత, రవీందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న చైర్‌పర్సన్, విద్యార్థులు

జగిత్యాల టౌన్: హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని బల్దియా చైర్‌పర్సన్ విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 16వ వార్డులో కౌన్సిలర్ గుగ్గిళ్ల హరీష్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. మొక్కల పెంపకంతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. అంతకుముందు వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనుమల్ల శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పందులను శివారు ప్రాంతాలకు తరలించాలి

● మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్



మాట్లాడుతున్న చైర్మన్ శీలం వేణుగోపాల్

కోరుట్ల: పట్టణంలోని ఆయా వార్డుల్లో సంచరిస్తున్న పందులను శివారు ప్రాంతాల్లోకి తరలించాలని మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కమిషనర్ వాణిరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో పందుల పెంపకందారులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పందుల పెంపకందారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. పందులను ఊరి శివారులో ఐదు కిలోమీటర్ల దూరంలో తరలించాలని సూచించారు. ఏసుకోని గుట్ట స్థలం వద్ద ప్రత్యేక స్థలాన్ని సూచించినట్లు తెలిపారు. పందుల సంచారం ద్వారా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని, అనారోగ్య సమస్యలు ఉంటాయన్నారు. పందులను విచ్చలవిడిగా సంచరించ కుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటా మని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణ కుమార్, మున్సిపల్ డీఈ ప్రభాకర్‌రెడ్డి, ఇన్‌చార్జీ సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌బీఎం కళాశాలకు ఇన్స్‌పైర్ అవార్డు


అవార్డును అందుకుంటున్న కళాశాల నిర్వాహకులు

కోరుట్ల: కోరుట్ల పీఆర్‌బీఎం కళాశాల ఇన్స్‌పైర్ అవార్డుకు ఎంపికైంది. కళాశాలకు చెందిన అప్షా ఫిర్దోష్ ఇటీవల బైపీసీలో 982 మార్కులు సాధించగా కేంద్ర ప్రభుత్వం ఇన్స్‌పైర్ అవార్డును ప్రకటించింది. అవార్డుకు ఎంపికైన విద్యార్థినికి సంవత్సరానికి రూ. 80 వేల చొప్పున అయిదేళ్ల వరకు కేంద్ర ప్రభుత్వం అందించనుండడంతో విద్యార్థినిని అభినందించారు. కాగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్లు గాజుల నర్సయ్య, వీజిరెడ్డి, కొండబత్తిని కృష్ణ, ఆడెపు శిరీష్, రాజేశ్, పోతని నవీన్ తదితరులు అభినందించారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కోరుట్లరూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బుధవారం పలువురు టీఆర్ఎస్‌పై నాయకులు క్షీరాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం అగ్రికల్చర్ లీడర్ షిప్ -17 సంవత్సరానికి సీఎం కేసీఆర్ ఎంపికవగా సంబరాలు జరిపారు. పలువురికి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల సురేశ్ గౌడ్, నాయకులు సత్యనారాయణ గౌడ్, రైతులు రమేశ్, లక్ష్మణ్, తుక్కయ్య, నాగేశ్, బుచ్చి రాజం, భూమేశ్, నారాయణ, సాయబు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్పోర్ట్స్ కరాటేడూ అసోసియేషన్ జనరల్ సెక్రెటరిగా అల్లె రమేష్



నియామక పత్రం అందుకుంటున్న అల్లె రమేష్

కోరుట్ల: జిల్లా స్పోర్ట్స్ కరాటేడూ అసోసియేషన్ జనరల్ సెక్రెటరిగా కోరుట్ల పట్టణానికి చెందిన అల్లె రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర రాజధానిలో నియామక పత్రం అందుకున్నారు. గత 18 యేళ్లుగా గుర్తింపు పొందిన కరాటే మాస్టర్‌గా అల్లె రమేశ్ సేవలను గుర్తించి నూతన నియామకం జరిపి నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. కాగా తన నియామకం పట్ల సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్, ఉపాధ్యక్షుడు వసంత్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అల్లె రమేశ్ ప్రకటించారు.

'ఉపాధి' పనులను పరిశీలన

కోరుట్లరూరల్: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామి పనులను బుధవారం తహసీల్దార్ సత్యనారాయణ పరిశీలించారు. పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయడానికి పని చేయాలని సూచించారు. హరితహారం మొక్కలను నాటే పనులను ముమ్మరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధి హామి ఉద్యోగులు, సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

అంబారిపేట పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

కథలాపూర్: మండలంలోని అంబారిపేట ప్రాథమిక పాఠశాలను జిల్లా పంచాయతీ అధికారి రాజన్న బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలె సుధాకర్, ఎంపీటీసీ ప్రకాశ్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కోరుట్ల: కోరుట్ల పట్టణానికి చెందిన ఎక్కల్‌దేవీ ప్రకాశ్ స్వైన్‌ఫ్లూతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బాధిత కుటుంబ సభ్యులకు పలువురు ఆర్థిక సహాయాన్ని అందించారు. పట్టణానికి చెందిన గన్నారపు నరేశ్ రూ. 2 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకాశ్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గన్నారపు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానవులంతా ఒకటే..

● శ్రీశ్రీశ్రీ రామానుజ దేవనాథ జీయరు స్వామి


ప్రవచనలు చేస్తున్న రామానుజ దేవనాథ జీయరు స్వామి

కోరుట్ల: సర్వ మానవులంతా ఒకటేనని శ్రీశ్రీశ్రీ రామానుజ దేవనాథ జీయరు స్వామి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సాయిరాంనగర్‌లో గల చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణలో ఆధ్యాత్మిక ప్రవచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ రామానుజ దేవనాథ జీయరు స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. కులాలు, వర్ణాలు, వర్గాల వివక్షతో విచ్ఛిన్నమైన సమాజాన్ని సమతా సూత్రంతో ఒకటిగా కూర్చిన ప్రేమమూర్తి శ్రీ రామానుజుల స్వామి వారిదేనని పేర్కొన్నారు. వేయి వసంతాలు నిండిన సందర్భంగా హైదరాబాద్‌లో శ్రీ రామానుజుల వారి 216 అడుగుల ఎత్తు గల పంచలోహ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సీతారాములు, వికాస తరంగిణి గౌరవ అధ్యక్షుడు కైలాస నాగేశ్వర్‌రావు, అధ్యక్షుడు ఉప్పులపు భూపతి నీరజ, కార్యదర్శి కటుకం రాజేంద్ర ప్రసాద్, శ్రీ సీతారామాలయం అధ్యక్షుడు తిరునగిరి వెంకటేశ్వర్‌మూర్తి, వెంకటేశ్వర దేవాలయం మాజీ అధ్యక్షుడు జక్కుల ప్రసాద్, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన మాజీ డైరెక్టర్ రవీందర్, చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర కుమార్, తులసీ కృష్ణ, వికాస తరంగిణి సభ్యులు ముక్కదాం, లక్ష్మీనారాయణ, కటుకం సునిల్, తోకల రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మొక్కలతోనే మానవ మనుగడ'


మొక్కకు నీటిని పోస్తున్న ఎంపీడీవోసంతోష్

కోరుట్లరూరల్: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని కోరుట్ల ఎంపీడీఓ సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రీన్‌డే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీటిని పోశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి భూమేశ్వర్, ఉపాధ్యాయులు హాజీరున్నీసా బేగం, టీ శ్రీనివాస్, శేఖర్ బాబు, సత్యనారాయణ, సంధ్య, అంగన్‌వాడి టీచర్ ఏనుగు వనజ తదితరులు పాల్గొన్నారు.

● ఎంపీడీవోకు సన్మానం

కోరుట్ల: కోరుట్ల ఎంపీడీఓ సంతోష్‌కుమార్‌ను బుధవారం పోపా(పద్మశాలీ ప్రొఫెషనల్స్ అండ్ అఫీషియల్స్ అసోసియేషన్) సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇటీవల గ్రూప్2 అధికారిగా గుర్తింపు పొందిన ఎంపీడీఓ సంతోష్ కుమార్‌తో పాటు అంబారిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్గం రాజేంద్ర ప్రసాద్‌లను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోపా అధ్యక్షుడు కడకుంట్ల సదాశివ్, ప్రధాన కార్యదర్శి అందె శివప్రసాద్, ఆర్థిక కార్యదర్శి బోగ శ్రీధర్, అడ్డగట్ల శ్రీనివాస్, పీ భానుమూర్తి, సురేందర్, ఎంఈఓ గంగుల నరేశం, క్యాతం వెంకయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్‌లో 'హరితహారం'

కోరుట్ల: కోరుట్ల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఆవ రణలో బుధవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలతో పాటు చరిత్ మోడల్ స్కూల్ విద్యార్థులు హరితహారంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరుతూ ఫ్లెక్సీలను ప్రదర్శించారు. సుమారు 2000 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ, సోస్పీ ఆంటోని, వైస్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, హన్మాండ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కోరుట్లరూరల్: పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ ఒకటో తేదీన నిర్వహించే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు అంబటి భూమేశ్వర్, మద్దెల సునిల్‌కుమార్, రాజేశ్వర్‌రెడ్డి, సిరిపురం శ్రీనివాస్, శేఖర్ బాబు, సంకె మహేశ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను 'బీసీ ఏ'లోకి మార్చాలి

కోరుట్ల: ముదిరాజ్‌లను బీసీ డీలోంచి బీసీ ఏలోకి మార్చాలని ముదిరాజ్ సంఘ నాయకులు గెల్లె గంగాధర్, ఉరుమండ్ల చరణ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ముదిరాజ్‌ల సంక్షేమం దృష్ట్యా బీడీ డీ లోంచి బీసీ ఏలోకి మార్చాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఉరుమండ్ల శీను, పాతర్ల నర్సయ్య, గెల్లె శ్రీను, గంధ్ర లింగన్న, పీసరి అశోక్, పోగుల లక్ష్మీరాజం పాల్గొన్నారు.

ఘనంగా టీఎంయూ అధ్యక్షుడి జన్మదినం


కేక్ కట్ చేస్తున్న యూనియన్ సభ్యులు

కోరుట్ల: జగిత్యాల డివిజనల్ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి పలువురికి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు టీఆర్ సింగ్, డిపో సెక్రటరి మధుతో పాటు సుమారు వంద మంది కార్మికులు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కేసీఆర్ పాలనలో కవులకు ప్రత్యేక గుర్తింపు

జగిత్యాల టౌన్: కేసీఆర్ పాలనలోనే తెలంగాణ కవులకు ప్రత్యేక గుర్తింపు, ఆదరణ లభిస్తోందని ప్రముఖ చరిత్రకారుడు జైశెట్టి రమణయ్య అన్నారు. బుధవారం తెలం గాణ జాగృతి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించనున్న జాగృతి కవితాంజలి పోస్టర్‌ను ఆవిష్కరించారు. భైరం హరికిరణ్, వెంకటరమణారావు, చంద్ర శేఖర్, మురళీ, రవీంద్రనాథ్, రాంచంద్రం, రాజేష్, రాజేందర్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

ఎస్పీ అనంతశర్మ



పెంబట్లలో నీరుపోస్తున్న తహసీల్దార్



గోవుకు దాన తినిపిస్తున్న ఎస్పీ



మొక్క నాటుతున్న సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్: మొక్కలు నాటడం సామాజిక బాధ్యతని, ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎస్పీ అనంతశర్మ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లిలోని గోశాల ఆవరణలో మొక్కలు నాటి గోపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోవులను కొనడం, అమ్మడం నిషేధమని, ఎవరైనా అక్రమంగా గోవులను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా గో సంరక్షణకు డీజీ ఆదేశాలతో ఐదు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బక్రీద్, గణపతి నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. హరిత తెలంగాణలో అందరు భాగస్వాములు కావాలని, నాటిన మొక్కలు బతికించాలని అన్నారు. రూరల్ సీఐ శ్రీనివాస్ చౌధరి, రూరల్ ఎస్సై కిరణ్ కుమార్, సర్పంచ్ నీలం భూమయ్య, ఎంపీటీసీ రాజేశ్వరి పాల్గొన్నారు.

● అందరూ భాగస్వాములు కావాలి

హరిత తెలంగాణలో అందరూ భాగస్వాములు కావాలని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం మూడో విడత హరితహారంలో భాగంగా మోరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల కెనాల్ పక్కన మొక్కలు నాటారు.

● ఐరన్ ట్రీగార్డ్స్ అందజేత

మోరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జూపాక సుదర్శన్ సొంత ఖర్చులతో రూ. 20వేల విలువ చేసే 25 ఐరన్ ట్రీగార్డ్స్‌ను సంజయ్ కుమార్ సమక్షంలో బుధవారం అందజేశారు.

● అవార్డు గ్రహీతలకు సన్మానం..

రాష్ట్ర స్థాయిలో హరితమిత్ర అవార్డు అందుకున్న జూపాక సుదర్శన్, జాతీయ స్థాయి ఉపాధ్యాయ అవార్డు పొందిన కందుకూరి సురేందర్‌ను జడ్పీటీసీ నాగలక్ష్మి, సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీలతరెడ్డి సన్మానించారు. జడ్పీటీసీ పెండెం నాగలక్ష్మి, సర్పంచ్ మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ సునిత మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజేశ్వర్ రావు, హెచ్‌ఎంలు శ్రీనివాస్ మూర్తి, మురళీ మనోహరాచారి తదితరులు పాల్గొన్నారు.

● ఈత మొక్కల పెంపకంతో ఉపాధి

రాయికల్: ఈతమొక్కల పెంపకంతో గీతా కార్మికులకు ఉపాధి లభిస్తుందని జగిత్యాల ఎక్సైజ్ సూరింటెండెంట్ శ్రీధర్ అన్నారు. ఉప్పుమడుగు, ఇటిక్యాల గ్రామాలలో హరిత హారంలో భాగంగా ఈత మొక్కలను నాటారు. ధర్మపురి ఎక్సైజ్ ఎస్ఐ గజేంధర్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

● నాటిన మొక్కలను సంరక్షించాలి

సారంగాపూర్: నాటిన ప్రతీ మొక్కను సంరక్షించినప్పుడే హరితహారం విజయవంతమవుతుందని ప్రత్యేకాధికారి రమేష్ అన్నారు. గ్రామ సందర్శనలో భాగంగా కోనాపూర్‌లో నాటిన ఈత వనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్ గౌడ్, ఉపసర్పంచ్ స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

● గ్రామాల్లో వాటర్ డే

హరితహారంలో భాగంగా బుధవారం వివిధ గ్రామాల్లో వాటర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కూలీలు మొక్కలు నాటారు. గ్రామాల ప్రత్యేకాధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బీర్‌పూర్: మొక్కలను పెంచే బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని తహసీల్దార్ రాజేంధర్ అన్నారు. బుధవారం వాటరింగ్‌డే సందర్భంగా బీర్‌పూర్, రేకులపల్లి, మంగేళ తదితర గ్రామాల్లో వాటరింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలకు నీరు పోశారు. అనంతరం గ్రామసభను ఏర్పాటు చేసి మొక్కల పెంపకంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ముక్తారలీ, వీఆర్‌వోలు సంజీవ్, నచ్చయ్య, నర్సయ్య, భూమయ్య, రిజ్వానా, వీఆర్‌ఏలు రాజేష్, మల్లేశం, భూపతి పాల్గొన్నారు.

నవోదయకు ఎంపికైన విద్యార్థికి యాజమాన్యం అభినందన



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జగిత్యాల అర్బన్: ఫిబ్రవరి 17న నిర్వహించిన నవోదయ అర్హత పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థి జి.జ్ఞానేష్‌ను జ్యోతి ఐఐటీ అకాడమి యాజమాన్యం బుధవారం అభినందించింది. నాలుగు సంవత్సరాలుగా పాఠశాల నుంచి నవోదయకు విద్యార్థులు ఎంపికవుతున్నట్లు యాజమాన్యం తెలిపింది. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

బీర్‌పూర్: వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై ఆరోగ్యం హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఇందిరానగర్ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ డ్రైవ్, అతివేగం, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దనారు. అనంతరం వాహనాల పత్రాలు పరిశీలించారు. సరైనా పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. సిబ్బంది వెంకటయ్య, మహేందర్ పాల్గొన్నారు.

రౌడీ షీటర్ల బైండోవర్

జగిత్యాల టౌన్: వినాయక చవితి సందర్భంగా జిల్లా కేంద్రంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా పట్టణ పోలీసులు తొమ్మిది మంది రౌడీ షీటర్లను బుధవారం బైండోవర్ చేశారు. అర్బన్ తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి ఎదుట హాజరుపరిచి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు టౌన్ సీఐ ప్రకాశ్ తెలిపారు.

జగిత్యాల రూరల్: జగిత్యాల మండలంలోని మోతె గ్రామానికి చెందిన ఏడుగురిని తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. గణపతి నవరాత్రుల సందర్భంగా ముందస్తు చర్యలో భాగంగా బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

రాయికల్: వినాయక నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్‌ను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై శివకృష్ణ సూచించారు. రాయికల్‌లో బుధవారం వీఎస్ గార్డెన్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడారు. గణేష్ మండపాలను రహదారిపై ఏర్పాటు చేయవద్దని, విద్యుత్, మైకుల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. డీజేకు అనుమతి లేదని మైకు సెట్లను రాత్రి 10గంటల వరకు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోపిమాధవి రాజరెడ్డి, ఎంపీటీసీ బూర్గుల రాజేంధర్, కోఆప్షన్ సభ్యులు ముబీన్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఇంతియాజ్, యువజన విభాగం అధ్యక్షులు ఎలిగేటి అనీల్, మైనారిటీ నాయకులు ఆరిఫ్ ఖాన్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

● భక్తిశ్రద్ధలతో..

సారంగాపూర్: గణేష్ నవరాత్రుల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఏఎస్సై బేగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాల నిర్వాహకులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్సై బేగ్ మాట్లాడుతూ గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీని, మండపం వద్ద రిజిస్టర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల నిర్వాహకులు నిబంధనలను తప్పకుండా పాటించాలని, ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైస్ ఎంపీపీ కోండ్ర రాంచందర్ రెడ్డి, సర్పంచ్ ఆసాల జయ, రవీందర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అంజయ్య, నయీం, లక్ష్మణ్, నౌషద్,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

గణేష్‌మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

జగిత్యాల టౌన్: గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని శివసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమి రమణకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గణేష్ మండపాల వద్ద ప్రభుత్వం ఆంక్షలు విధించడం బాధాకరమన్నారు. వట్టం రాం ప్రసాద్, గోళి మల్లారెడ్డి, సురేష్, రాజు, రమేష్, దివాకర్, సిద్దార్థ్, నవీన్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు ఎస్టీయూ పోరాటం

జగిత్యాల అర్బన్: సీపీఎస్‌కు రద్దు చేసేందుకు ఎస్టీయూ పోరాడుతోందని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుంగూరి సురేష్, కట్ట రవీంద్రాచారి ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న జాక్టో ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. సెప్టెంబరు ఒకటో తేదీన నిర్వహించే ఖిలాపత్ దివాస్‌కు ఎస్టీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని పేర్కొన్నారు. ఎస్టీయూ నాయకులు భైరం హరికిరణ్ ఉన్నారు.

లారీ..క్రేన్ ఢీ
సూపర్‌వైజర్‌కు గాయాలు

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పనుల్లో భాగంగా కందకాల్లో పైపులను అమరుస్తున్న రెండు క్రేన్‌లను లారీ బలంగా ఢీకొంది. దీంతో వరంగల్ జిల్లాకు చెందిన సూపర్‌వైజర్ సురేష్‌కు తీవ్రగాయాలయ్యాయి.

ఎలక్ట్రిక్ స్టార్ట్ బైక్‌ను ప్రారంభించిన డీటీవో



బైక్‌ను ప్రారంభిస్తున్న డీటీవో

జగిత్యాల అర్బన్: జగిత్యాల పట్టణంలోని బజాజ్ షోరూంలో బుధవారం నూతనంగా మార్కెట్‌లోకి వచ్చిన ఎలక్ట్రిక్ స్టార్ట్ బైక్‌ను జిల్లా రవాణశాఖ అధికారి కిషన్‌రావు ప్రారం భించారు. ఈ సందర్బంగా షోరూం నిర్వాహకులు బైక్ స్పెషా లిటీ గురించి డీటీవోకు వివరించారు. బజాజ్ సీటీ100 మోడల్ బైక్ ఎలక్ట్రిక్ స్టార్ట్ సిస్టంతో వచ్చిందని, దీని ధర (ఎక్స్‌షోరూం) రూ.42,077కు లభిస్తుందని వివరించారు. ఎంవీఐ అభిషేక్, బ్రాంచ్ మేనేజర్ రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



విద్యార్థులతో సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్: జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఆచప మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఆరోగ్యానికి ఎంతగానో సహకరిస్తాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ



మట్టి వినాయకులను తయారు చేస్తున్న విద్యార్థినులు

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని శ్రీవైష్ణవి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం మట్టి గణపతులను తయారు చేసి పంపిణీ చేశారు. మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ చర్యల గురించి వివరించారు. సుమారు 50 మట్టి గణపతులను తయారు చేసి స్థానికులు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ చెట్‌పల్లి సుధాకర్, డైరెక్టర్ చిట్ల సుధీర్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, కిరణ్, హరీష్, వెంకటేష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేడెక్కుతున్న రాజకీయం

- అధికార పార్టీని ఇరుకున పెడుతున్న విపక్షాలు
- రాష్ట్రపతి చెంతకు చేరిన నేరెళ్ల ఘటన
- ఉద్రిక్తమవుతున్న కాళేశ్వరం ప్రజాభిప్రాయ సేకరణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

జిల్లాలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.అధికార టీఆర్ఎస్ పార్టీపై విపక్షాలన్నీ ముప్పేట దాడులు ప్రారంభించాయి. ఒకవైపు నేరెళ్ల ఘటనను జాతీయ స్థాయికి తీసుకవెళ్తూ మానవ హక్కుల ఉల్లంఘన ఉచ్చులో బిగించడానికి ప్రయత్నిస్తూ మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ నేపథ్యంలో భూనిర్వాసితుల సమస్యలను లేవనెత్తుతూ కోర్టుల్లో కేసులు వేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి.

● రాష్ట్రపతి దృష్టికి నేరెళ్ల ఘటన

నేరెళ్ల ఘటనలో ఎస్ఐని సస్పెండ్ చేసి సమస్యను సద్దుమణిగేలా చూద్దామని ప్రభుత్వం అనుకున్నా విపక్షాలు మాత్రం దానిని ఇప్పుడప్పుడే వదిలిపెట్టే సూచనలు కనిపించడం లేదు. ఇసుక మాఫియా ఆగడాలను అడ్డుకోవడానికి ప్రయత్నించిన వారిని లారీల దహనం కేసులో ఇరికించి పోలీసులచే థర్డ్ డిగ్రీ ప్రయోగం చేయించారని దీని వెనకాల టీఆర్ఎస్ నాయకులు, సీఎంవోలో ఉన్న వారు ఉన్నారని విపక్షాలు ఆరోపించాయి. ఇదే ఆరోపణలను గవర్నర్ దృష్టికి కూడా తీసుకవెళ్లాయి. అక్కడితో ఆగకుండా బుధవారం ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌కు ఫిర్యాదు చేశారు. సీపీఐ నేతలు డిరాజా, చాడ వెంకట్‌రెడ్డి, అజీజ్ పాషా, జేఏసీ నేతలు కోదండరాం, గోపాల్‌శర్మ, అంబటి శ్రీను,తెలంగాణ విద్యావంతుల వేదిక నేతలు గురిజాల రవీందర్, టీడీపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎల్‌రమణ, పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సంపత్, గూడూరు నారాయణరెడ్డి రాష్ట్రపతిని కలిసి నేరెళ్ల ఘటనను ఆయన దృష్టికి తీసుకపోవడంతోపాటు తెలంగాణలో ప్రజల హక్కులకు భంగం కలుగుతున్నాయని ఫిర్యాదు చేశారు.

● కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేక'రణం'

మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను తమకు అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా, వారికి పరిహారం చెల్లించకుండానే నిర్మాణ పనులు చేపట్టారని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, ప్రభావిత ప్రాంతంలో కాకుండా ప్రజలకు దూరంగా ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ వాటిని అడ్డుకుంటున్నాయి. కరీంనగర్‌లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేయడంతోపాటు భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించాకే ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో ఇవే అంశాలపై కాంగ్రెస్ నేతలు ప్రజాభిప్రాయ సేకరణ సభకు వెళ్లిన సమయంలోకాంగ్రెస్, టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకొనిలాఠీచార్జికి దారితీసింది. దీంతో కాంగ్రెస్ జిల్లావ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనాలకు పిలుపునిచ్చింది. బీజేపీ కూడా వివిధ అంశాలపై జిల్లాలో ఉద్యమ కార్యక్రమాలను నిర్వహిస్తూ భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటున్నది.సీపీఐ, సీపీఎం పార్టీలు ఇప్పటికే పలు ఆందోళనలు నిర్వహించాయి.

● పొన్నం దీక్షతో కాంగ్రెస్‌లో హుషారు

కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఆ పార్టీకి మంచి మైలేజి ఇవ్వడంతోపాటు ఆ సమస్యను సజీవంగా ఉంచి పోరాట అంశంగా మలుచుకోవడానికి మార్గం వేసింది. విపక్షాలన్నింటి ఆందోళనలతో జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ నేపథ్యంలో అధికార టీఆర్ఎస్ పార్టీ విపక్షాల ఆరోపణలను, ఆందోళనలను తిప్పికొట్టడానికి ఏం కార్యక్రమం చేపట్టనున్నదోనని చర్చ జరుగుతున్నది.

విద్యుత్ స్థంభానికి
బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

ఓదెల: మండలంలోని గూడెం, గుంపుల శివారులోని డీ-86కెనాల్‌పై ఉన్న విద్యుత్ స్థంభాన్ని ద్విచక్ర వాహనం ఢీకొని బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేటకు చెందిన సుంచు సంపత్, మోత్కూరి రమేష్ అనే ఇద్దరు వ్యక్తులు తీవ్రగాయాలయ్యాయి.గుంపుల వైపునుంచి కాల్వశ్రీరాంపూర్ వైపు వెలుతుండగా ఈప్రమాదం జరిగింది. ఇందులో సంపత్ తలకు తీవ్రగాయాలు, రమేష్‌కు పాక్షికగాయాలు కాగా పెద్దపల్లి ప్రభుత్వఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో
యువకునికి తీవ్ర గాయాలు

కోల్‌సిటీ: గోదావరిఖని కళ్యాణ్‌నగర్ ఊర్వశి థియేటర్ సమీపంలో బుధవారం రాత్రి మోటార్ సైకిల్‌ను ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఎల్కలపల్లికి చెందిన మూర్తి అనే యువకునికి తలకు, ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. అడ్డగుంటపల్లి నుంచి ఊర్వశిథియేటర్ వైపు కట్టెల లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్(ఏపీ 01 ఎల్ 1405) ఎల్కలపల్లి వైపు వెళుతున్న బైక్(టీఎస్ 01 ఈఎఫ్ 6878)ను ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న మూర్తికి గాయాలు కాగా స్థానికులు 108ద్వారా ఆసుపత్రికి తరలించారు.

జగిత్యాలలో చీటీల వ్యాపారి మోసం

- రూ.కోటితో ఉడాయింపు
- లబోదిబోమంటున్న బాధితులు


చెక్కులు, ప్రామిసరీ నోట్లు చూపిస్తున్న బాధితులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాల పట్టణానికి వ్యాపారి రూ.కోటికి టోకరా వేశాడు. వస్త్ర వ్యాపారం చేసే అతను పెద్ద ఎత్తున చీటీల వ్యాపారం చేస్తూ పలువురి నుంచి డబ్బులు తీసుకుని రాత్రికి రాత్రే ఉడాయించాడు. బాధితులు బుధవారం పోలీసులను ఆశ్రయిం చారు. జగిత్యాల పట్టణానికి చెందిన జిల్లా రాకేష్ ఎల్‌జీ రాంలాడ్జి సమీపంలో భవాని సెల క్షన్స్ నిర్వహిస్తూ ఉంటాడు. దీనికి తోడు పెద్ద ఎత్తున చీటీల వ్యాపారం నిర్వహిస్తాడు. రూ.50 వేల నుంచి రూ.5 లక్షల మేరకు ప్రైవేట్ చీటీలు నడుపుతుంటాడు. పట్టణంలోని చాలామంది ఆయనకు ఖాతా దారులుగా చేరారు.రెండు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున చీటీల పేరిట డబ్బులు తీసుకోగా, చీటీల కాలం పూర్తయినా రేపు, మాపు అంటూ దాటవేశాడు. దాదాపు రూ.60 లక్షలు చీటీల రూపంలోనే తీసుకోగా, మరో రూ.40 లక్షలు వివిధ వ్యక్తుల వద్ద అప్పుగా తీసుకున్నట్లు తేలింది.దాదాపు రూ.కోటితో రాకేష్ రెండు, మూడు రోజుల క్రితమే పారిపోయాడు. బట్టల షాపు తీయక పోవడంతో అను మానంతో ఇంటికి వెళ్లగా, ఇల్లు ఖాళీ చేసినట్లు తెలియడంతో బాధితులు లబోదిబోమంటున్నాడు. ప్రామిసరీ నోట్లు, చెక్కులు ఇచ్చిన రాకేష్ పారిపోతాడనుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.గత్యంతరం లేక బాధితులు జగిత్యాల టౌన్ పోలీసులకు ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేపట్టారు.

హైదరాబాద్ పోలీసుల అదుపులో 'ఖని' యువకుడు

కోల్‌సిటీ: గోదావరిఖని అశోక్‌నగర్‌కు చెందిన అబ్దుల్ పాషా అలియాస్ సోనును రెండు రోజుల క్రితం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకు న్నట్టు సమాచారం. కొంతకాలంగా ఒక మహిళను వేధించిన కేసులో నిందితునిగా ఉన్న సోనును పోలీసులు తీసుకెళ్లారు. సోనును అదుపులోకి తీసుకున్న విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

'ఖని'లో గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్టు

కోల్‌సిటీ: గోదావరిఖనిలో గంజాయి అమ్ముతున్న మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన బందం శివను బుధవారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.30వేల విలువచేసే మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ చెప్పారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల రాజీవ్‌నగర్‌కు చెందిన శివ ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోక పోవడం, డబ్బుల సంపాదించడం కోసం గంజాయి అమ్మడానికి అలవాటు పడ్డాడన్నారు. వరంగల్‌కు వెళ్లి అక్కడ ఒకవ్యక్తి వద్ద రూ.4వేలకు కిలో


శివ అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సీఐ గజ్జి కృష్ణ

గంజాయి తీసుకువచ్చి వాటిని చిన్న చిన్న ప్యాకెట్లను వంద రూపాయల చొప్పున విక్రయించే వాడు. వాటిని మంచిర్యాల, గోదావరిఖనిలో యువకులకు అమ్ముతూ గంగానగర్ వద్ద శివ అనుమానస్పదంగా తిరుగుతుండగా పోలీసులు రమేష్‌బాబు పట్టుకుని బ్యాగ్‌ను తనిఖీ చేశారు. బ్యాగ్‌లో మూ డు కిలోల గంజాయి ఉందని, శివను విచారించగా వరంగల్ నుంచి గంజాయి ఇక్కడ విక్రయిస్తున్నట్టు చెప్పాడని సీఐ తెలిపారు.నిందితుడు శివను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐ రమేష్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ రా ములు గౌడ్, సదానందం, ఏలియా పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్య

సారంగాపూర్ : క్రిమిసంహారక సేవించి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గణేష్‌పల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పోతారం గ్రామంలో గల గణేష్‌పల్లిలో గోగుల పెద్దలస్మయ్య(70) అనే వృద్ధునికి కొన్ని సంవత్స రాలుగా కడుపునొప్పి, మోకాళ్ల నొప్పులతో బాధపడుతుండేవాడు. దీంతో మనస్థాపం చెంది లస్మయ్య మంగళవారం రాత్రి తన ఇంటి వద్ద పంటలకు ఉపయోగించే క్రిమిసంహారక మందు సేవించగా ఇంట్లో వారు గమనించి వెంటనే వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఇతనికి భార్య ఎంకవ్వ, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కొడిమ్యాలలో ఒకరు...


మృతి చెందిన అంజిరెడ్డి

కొడిమ్యాల : మండలంలోని తిప్పయ్యపల్లి గుర్రాల గుట్టల్లో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపెల్లికి చెందిన కదిరె అంజిరెడ్డి(64) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. కొడిమ్యాల హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య కథనం మేరకు... అంజిరెడ్డి కొన్నేళ్ళుగా అనారోగ్యం గురై వ్యాధి నయం కాకపోవటంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని స్నేహితునికి చెప్పడంతో కుటుంబ సభ్యులు అంజిరెడ్డి కోసం వెతకటం ప్రారంభించారు. వారంతా వెదుకుతుండగా కొడిమ్యాల మండలం తిప్పయ్యపల్లి గుర్రాల గుట్ట వద్ద శవమై కనిపించాడు. సమాచార మందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుని భార్య వినోద పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

ఒంటరితనం భరించలేక ఒకరు...

రాయికల్: ఒంటరితనం భరించలేక మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన అమరగొండ గంగరాజం(48)ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శివకృష్ణ బుధవారం తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గంగరాజం భార్య సంవత్స రం క్రితం చనిపోగా ఉన్న ఒక్కగానొక్క కొడుకు బాసర త్రిపుల్ఐటీలో చదువుతున్నాడు. గంగరాజంకు రెండు సంవత్సరాల క్రితం విద్యుత్‌షాక్‌తో కుడిచేయి పూర్తిగా తొలగించారు. అవిటిగా మారిన తనకు బాగోగులు చూసేవారు ఎవరూ లేక ఒంటరితనం భరించలేక జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుని తమ్ముడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

మానకొండూర్‌లో చోరీ

మానకొండూర్ : మానకొండూర్‌లోని ఓఇంట్లో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మానకొండూర్‌కు చెందిన చాంద్‌పాషా అనే వ్యక్తి రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో వేరే గ్రామానికి వెళ్లారు. బుధవారం ఇంటికి వచ్చి చూడగా తలుపు పగులకొట్టి ఉండడంతో ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడమే కాకుండా వెండి పట్టీలు, నగదు అపహరించుకుపోయారని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించి బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారం కేసులో ఒకరికి జైలుశిక్ష

సిరిసిల్ల రూరల్ : యువతిని అత్యాచారం చేసిన కేసులో అల్లెపురాజు అనే వ్యక్తికి కరీంనగర్ ఫ్యామిలీ కోర్టు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జడ్జి బుధవారం తీర్పునిచ్చారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన అల్లెపురాజు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన యువతిపై 2009లో అత్యాచారం చేశాడు. ఈ కేసుపై 2012లో సిరిసిల్ల సబ్‌కోర్టు జడ్జి విచారించి ఏడు సంవత్సరాల కఠిన కారగార శిక్ష విధించారు. రాజు ఈ కేసులో జిల్లా కోర్టును ఆశ్రయించాడు. ఫ్యామిలీకోర్టులో బుధవారం జడ్జి విచారించి 2012లో విధించిన శిక్షనే తిరిగి ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతి చెందిన నాగరాజు

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి నాగరాజు (25) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం నాగరాజు వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. డ్యూటీలో భాగంగా తన బైక్‌పై వెళ్తుండగా కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ వద్ద ట్రాక్టర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి మృతి వార్త తెలియడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ రసాభాస

● టీఆర్ఎస్, కాంగ్రెస్ బాహాబాహి ● పోలీసుల లాఠీచార్జ్, పలువురికి గాయాలు ● బైఠాయించిన శ్రీధర్‌బాబు, అరెస్టు చేసిన పోలీసులు ● సభా ప్రాంగణం నుంచి వాకౌట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు, పలువురు నిర్వాసితులు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: రాష్ట్రంలో చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల పర్యావరణ ప్రభావంపై పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా మారింది.

● వేదికపై బైఠాయించిన భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు..

పెద్దపల్లి శివారులోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై పర్యావరణ ప్రభావం గురించి జిల్లా కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి కేంద్ర పర్యావరణ మండలి అధికారుల బృందం బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. మొదట పలువురు అధికార పార్టీకి చెందిన వారు మాట్లాడగా, ఆ తర్వాత ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం తరఫున ఉప్పట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంథని ప్రాంతంలో ప్రాజెక్టులు జరుగుతున్నాయని, నిర్వాసితులంతా అక్కడే ఉంటే ఇక్కడ ఎందుకు అభిప్రాయ సేకరణ చేపట్టారని ప్రశ్నించారు. మంథనిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలంటూ వేదికపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇందులో రైతులు ఎంత మంది ఉన్నారో చేతులెత్తాలని కోరగా కొంత మంది మాత్రమే చేతులెత్తారు.

● పరస్పర నినాదాలు..

అదే సమయంలో మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు సభా ప్రాంగణంలోకి అడుగు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఆ వెంటనే టీఆర్ఎస్ కార్యకర్తలు శ్రీధర్‌బాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడంతో వివాదం ముదిరింది. హాల్లో ఉన్న కుర్చీలు తీసి ఒకరిపైనొకరు విసురుకున్నారు. పరిస్థితి అదుపు తప్పి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు లాఠీ చార్జీకి దిగి, ఇరువర్గాలను చెదరగొట్టారు. అలాగే భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు ఉప్పట్ల శ్రీనివాస్‌ను చితక బాదారు. ఈ క్రమంలో పలువురి గాయాలయ్యాయి. ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ మంత్రి డి శ్రీధర్‌బాబు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. లాఠీ చార్జీకి నిరసనగా సభా ప్రాంగణం ఎదుట శ్రీధర్‌బాబు బైఠాయించి ఆందోళనకు దిగడంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసనగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పలువురు భూ నిర్వాసితులు సభ నుంచి వాకౌట్ చేసి పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతులను ఎంపీ, ఎమ్మెల్యేలు వారి అనుచరులను ఉసిగొల్పి కొట్టించారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు వస్తే ప్రభుత్వం ప్రజల గొంతు నొక్కుతున్నదని, రైతులు తమ గోడును వినిపించేందుకు వస్తే అరెస్టు చేశారన్నారు.



కాంగ్రెస్ నాయకులను లాక్కెళ్తున్న పోలీసులు

● కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందే..

- ప్రజాప్రతినిధులు, ప్రజలు

తెలంగాణ ప్రాంతానికి జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని ప్రజాప్రతినిధులు, పలువురు ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. బుధవారం పెద్దపల్లిలో ప్రాజెక్టు నిర్మాణం, పర్యావరణ ప్రభావంపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఎంపీ బాల్క సుమన్, పెద్దపల్లి, మంథని ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మదూకర్, ఎమ్మెల్సీ టి భానుప్రసాద రావు, ఐడీసీచైర్మన్ ఈద శంకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ సందవేన సునీతతో పాటు అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు మాట్లాడారు. ఇందులో ఇద్దరు మినహా 23 మంది కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి తెలంగాణ భూములను సస్యశ్యామలం చేయాల్సిందేనన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని కోటి ఎకరాల మాగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ ప్రాజెక్టులకు రీ డిజైన్ చేశారన్నారు. కాళేశ్వరం ప్రా జెక్టు నిర్మాణానికి 95 శాతం మంది ప్రజల మద్దతు ఉంటుందని, ఆ ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని అన్నారు. సీపీఐ నేత గుండా మల్లేష్ మాట్లాడుతూ తాము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, అభివృద్ధి కాముకులమే తప్ప నిరోధకులం కామని అన్నారు. ప్రాజెక్టు భూ నిర్వాసితులకు అన్ని రకాల ప్యాకేజీలు అందజేయాలని, చేతి వృత్తుల వారికి ప్యాకేజీ ఇవ్వాలన్నారు. అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టుల గురించి చర్చించాలని సూచించారు. భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు ఉప్పట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భూ నిర్వాసితులు ఎక్కువగా ఉన్న మంథనిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని, ఇక్కడ చేస్తే ఎవరు వస్తారని ప్రశ్నించారు. తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు 82 మంది పేర్లు నమోదు చేసుకోగా, 25 మంది మా త్రమే మాట్లాడారు. సభా ప్రాంగణంలో ఎవరూ లేక పోవడంతో అభిప్రాయ సేకరణను ముగిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జీ కలెక్టర్ ప్రకటించారు.

● ప్రాజెక్టుకు అనుకూలంగా మెజార్టీ ప్రజల అభిప్రాయాలు..

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ప్రభాకర్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, పర్యావరణంపై తమ అభిప్రాయాలను వెల్లడించిన 25 మందిలో 23 మంది ప్రాజెక్టు నిర్మించాల్సిందేనని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్. ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఒక్కరు మాత్రం ప్రాజెక్టు నిర్మాణం మంథనిలో జరిగితే ఇక్కడ ఎందుకు సభ నిర్వహించారని ప్రశ్నించారని, ఈ ప్రాజెక్టులో జిల్లాలో 5 మండలాల్లోని 9 ప్రాంతాలకు చెందిన వారి భూములు పోతున్నాయని, ఇక్కడైతే అందరికి అనువుగా ఉంటుందని కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మరొకరు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలనగా, అది పర్యావరణానికి సంబంధం లేనిదిగా పరిగణిస్తున్నామని తెలిపారు. నివేదిక తయారు చేసి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖలకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో పర్యా వరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధక సంస్థ కో ఆర్డినేటర్ రామకృష్ణ, కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ నల్లా వెంకటేశ్వ ర్లు, పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు పడాల అశోక్ కుమా ర్, బైరం పద్మయ్య, నీటి పారుదల శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్‌లపై కాంగ్రెస్ అభాండాలు

● కేసులు వేసిన నీచ చరిత్ర కాంగ్రెస్‌దే ● పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బాల్క సుమన్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: ప్రాజెక్ట్‌ల నిర్మాణం పూర్తయితే తెలంగాణలో పుట్టగతులు ఉండవనే భయంతోనే కాంగ్రెస్, టీఆర్ఎస్‌పై లేనిపోని అభాండాలు మోపుతోందని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ విమర్శించారు. జగిత్యాలలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలాది టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని ప్రాజెక్ట్‌లు నిర్మించి రైతులకు సాగునీరు అందించడానికి సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, గుండ పోచమ్మ, మల్లన్నసాగర్, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్ట్‌లతో 18.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు, నిజాంసాగర్, సింగూరు, కృష్ణా, జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లతో 36 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందే అవకాశముందని తెలిపారు. అలాంటి ప్రాజెక్ట్‌లను అడ్డుకునేందుకు కాంగ్రెస్ ఇప్పటివరకు 196 కేసులు వేసిందని ఆరోపించారు. పెద్దపల్లిలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుంటే కాంగ్రెస్ వ్యవహరించిన తీరు చూస్తుంటే ప్రాజెక్ట్‌లకు వ్యతిరేకమని అర్థమవుతోందన్నారు.

యాదాద్రి, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి టీఆర్ఎస్ బల ప్రదర్శన వేదికగా మారిందనడం దారుణమన్నారు. ప్రజాభిప్రాయాలు తీసుకొని పక్కా ప్రణాళికతో జిల్లా కలెక్టర్‌లు వ్యవహరిస్తున్నారని వివరించారు. బలవంతంగా ఒప్పంద పత్రాలు తీసుకుంటున్నారని, నష్ట పరిహారం తగ్గించాలని, భూసేకరణ బలవంతంగా చేస్తున్నారంటూ జీవన్‌రెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లకు అంచనాలు పెంచడం తమ సంస్కృతి కాదని, వైఎస్ హయాంలో జల యజ్ఞాన్ని ధన యజ్ఞంగా మార్చితే కాగ్ అక్షింతలు వేసిందని ఎద్దేవా చేశారు.

ఇలాగే ప్రవర్తిస్తే కాంగ్రెస్‌కు భవిష్యత్తులో పుట్టగతులుండవ న్నారు. ప్రాజెక్ట్‌లకు అడ్డుపడితే రైతులే కర్రు కాల్చి వాత పెడుతారని హెచ్చరించారు. సీఎం ముందు చూపుతో ప్రాజెక్ట్‌లు, రిజర్వాయర్‌లు, పంపుహౌజ్‌ల నిర్మాణాలు చేపడుతూ చివరి ఆయకట్టుకు నీరందించడానికి కృషి చేస్తున్నార ని తెలిపారు. సమావేశంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సంజయ్ కుమార్, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, విండో చైర్మన్ బాదినేని రాజేందర్, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్, గోస్కుల జలంధర్, దావ సురేష్, గంగారెడ్డి, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పంప్‌హౌస్ పనులు వేగవంతం

● అక్టోబర్‌లోగా పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ శరత్



పంప్‌హౌజ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

కొడిమ్యాల : మైసమ్మ చెరువు నుంచి పోతారం చెరువులోకి నీటిని పంపించే పంప్ హౌజ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. శరత్ పేర్కొన్నారు. ఎల్లంపల్లి నీటితో పోతారం చెరువు నింపాలని లఖిలపక్ష నేతలు పాదయాత్ర చేపట్టగా బుధవారం కొడిమ్యాల గ్రామ శివారులో నిర్మాణం పూర్తవుతున్న పంప్‌హౌజ్ పనులను కలెక్టర్ పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్టోబర్‌లోగా పనులు పూర్తి చేయకుంటే బిల్లులు నిలిపి వేస్తామన్నారు. భూసేకరణకు కొందరితో కొంత ఇబ్బందిగా ఉందని ఎల్లంపెల్లి ఈఈ శివకుమార్ కలెక్టర్ దృష్టికి తీసుకరాగా చిన్నచిన్న సమస్యలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించాలని అక్కడే ఉన్న కొడిమ్యాల గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాజేశంలతో పాటు నాయకులకు సూచించారు. పరిశీలన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నంది మేడారం వద్ద నీటి సామర్థ్యం పెంచడానికి చేస్తున్న పనులు పూర్తయ్యేలోపు పంప్ హౌజ్ పనులు, విద్యుత్ పనులను పూర్తి చేయిస్తామన్నారు. నంది మేడారం నుండి నారాయణపూర్ జలాశయంకు చేరుకొని అక్కడి నుంచి కొడిమ్యాల చెరువుకు వస్తాయన్నారు. అక్కడినుంచి పంప్‌హౌజ్ ద్వారా పోతారం చెరువుకు వెళ్తాతాయన్నారు. అంచెలంచెలుగా చేస్తున్న అభివృద్ధి పనులకు అందరు సహకరించాలన్నారు. జగిత్యాల ఆర్డీవో నరేందర్, కొడిమ్యాల తహసీల్దార్ రవీందర్‌రావు, ఉపాధ్యక్షుడు రాజేశం, ఎంపీటీసీ శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షుడు నర్సాగౌడ్, నారాయణ, శ్రీనివాస్, చంద్రమొహన్ పాల్గొన్నారు.

హరితహారంపై ప్రత్యేకశ్రద్ధ వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్



హాజరైన అధికారులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : హరితహారం కార్యక్రమం విజయవంతంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. బుధవారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో శాఖవారీ లక్ష్యాలు, సాధనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా మంగళవారం వరకు 60 శాతంగా 8146468 మొక్కలు నాటినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖకు 30 లక్షల లక్ష్యం కాగా, ఇంతవరకు 758906 మాత్రమే నాటినట్లు, అటవీ శాఖకు 40 లక్షల లక్ష్యం కాగా ఇంతవరకు 2895807 మొక్కలు నాటినట్లు తెలిపారు. రెవెన్యూ శాఖకు 25 లక్షల లక్ష్యంకుగాను 1680445, ఎక్సైజ్ శాఖకు 11 లక్షలకు 347167లు నాటినట్లు, మిగులు లక్ష్యాన్ని ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో స్మృతివనాల ఏర్పాటుకు చర్యలు వేగం చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల ప్రవేశం, నిష్క్రమణకు రోడ్డు కిరువైపులా 3 కి.మీ. మేర మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటినప్పుడు రోడ్డు వెడల్పు తదితర విషయాలపై జాగ్రత్త వహించాలన్నారు. ఎస్సారెస్పీ కెనాల్ నుంచి తాటిపెల్లి జంక్షన్ వరకు మొక్కలు నాటడం చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో మొక్కలు నాటడం పూర్తి చేయాలన్నారు. లక్ష్యం మేరకు 40 వేల మొక్కలు నాటడం పూర్తి చేసిన గ్రామ పంచాయతీల వివరాలు సమర్పించాలన్నారు. హరిత రక్షణ దళాలను పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయాలని, సైట్ ఇన్‌ఛార్జిలపై బాధ్యత పెట్టాలని అన్నారు. ప్రతి బుధవారం చేపట్టే గ్రీన్‌డేలో విధిగా అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి.శ్యాంప్రకాశ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి అరుణ శ్రీ, జిల్లా అటవీ అధికారి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి రాజన్న, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టల పనులు వేగవంతం చేయాలి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. బుధవారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోళ్లవాగు ప్రాజెక్ట్ ఆధునికీకరణకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, పబ్లిక్ నోటీసులు జారీ చేయాలని అన్నారు. అటవీ భూములకు సంబంధించి కంపన్‌సేషన్ అఫోర్‌స్టేషన్ ల్యాండ్‌ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మడిగికుంట, వెలమ సంఘం వృద్ధాశ్రమం విషయంలో చర్యలు వేగవంతం చేయాలని, శ్రీపాద ఎల్లంపెల్లి ప్రాజెక్ట్‌కు సంబంధించి పబ్లిక్ నోటీసులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేయతలపెట్టిన సీడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలన్నారు. సదర్‌మాట్, బొల్లి చెరువు డ్రాఫ్ట్ అవార్డ్‌పై చర్యలు చేపట్టాలన్నారు. పారిశ్రామిక జోన్‌ల విషయమై చర్యలు వేగవంతం చేయాలన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి షెడ్యూల్ ప్రకారం వనాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి.శ్యాం ప్రకాశ్ , జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్, జిల్లా అటవీ అధికారి రమేష్, ఎస్సారెస్పీ ఇంజనీర్లు, జిల్లా నీటి పారుదల శాఖ ఈఈ నారాయణరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్యాసింజర్ రైలు బోల్తాపడినట్లు పుకార్లు

● రైలు పట్టాల వెంబడి పరిశీలన జరిపిన పోలీసులు

ఇబ్రహీంపట్నం: ఫ్యాసింజర్ రైలు బోల్తాపడినట్లు పుకార్లు రావడంతో అధికారులు, ప్రజలు పరేషాన్ అయ్యారు. ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట శివారుతో పాటు నిజామాబాద్ జిల్లా నాగాపూర్ గ్రామాల మధ్య గల రైల్వేలైన్‌పై నిజామాబాద్ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పి ప్రమాదానికి గురైనట్లు పుకార్లు వచ్చాయి. దీంతో పోలీసు అధికారులు, స్థానిక ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం ఎస్పీ అనంతశర్మకు తెలియడంతో పోలీసులను అప్రమత్తం చేసినట్లు తెలిసింది. మెట్‌పల్లి డీఎస్పీతో పాటు సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది కోరుట్ల పట్టణం నుంచి నాగాపూర్ గ్రామం వరకు ట్రాక్‌ను పరిశీలించినట్లు సమాచారం. దీనికి తోడు ఆయా గ్రామాల శివారు గుండా వెళుతున్న రైల్వే ట్రాక్‌లను గ్రామస్థులు సైతం పరిశీలించారు. కానీ ఎక్కడా కూడా రైలు ప్రమాదానికి గురైనట్లు దాఖలు కనిపించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయమై స్థానిక అధికారులను 'ఆంధ్రజ్యోతి' ఆరా తీయగా... ట్రాక్ వెంబడి పరిశీలన జరిపామని, ఎలాంటి ప్రమాదాలు సంభవించలేదని చెప్పడం విశేషం. అయితే ఈ పుకార్లు జిల్లాలో సంచలనంగా మారడంతో చర్చానీయాంశమైంది.

పాతికేళ్లుగా మట్టి గణపతులే..





ఏర్పాటు చేసిన యశోద, కృష్ణుల విగ్రహాలు



మట్టి గణపతి

మల్యాల : 25 సంవత్సరాలుగా మట్టి గణపతులను తానే స్వయంగా తయారు చేస్తూ ప్రతిష్టిస్తున్నాడు.. మల్యాల మండల కేంద్రానికి చెందిన కర్రె రాజమల్లు. ప్రతియేటా విభిన్న రూపాల్లో గణపతులు తయారు చేస్తూ భక్తుల అభిమానం అందుకుంటున్నాడు. రసాయనాలతో తయారు చేసిన గణపతులు మార్కెట్‌లో విరివిగా విక్రయాలు సాగుతుండగా, మట్టిగణపతులే శ్రేష్టకరమంటూ రాజమల్లు వాటిని ఆసక్తిగా రూపొందిస్తున్నాడు. వాటి కోసం ప్రత్యేక సెట్టింగులు భక్తులను ఆకట్టుకుంటున్నాడు. మట్టి గణపతులనే పూజించాలని చాటుతున్నారు.

● ప్రతియేటా విభిన్న రూపం

ప్రతియేటా విభిన్న రూపాలు..

రాజమల్లు గత కొన్నేళ్ల గోల్కొండకోట, చార్‌మినార్ సెట్టింగులతో పాటు, మగ్గం నేస్తున్న నేతన్న, హరితహారంలో భాగంగా చెట్లకు నీళ్ల పోసేందుకు గణపతి భార్యలు సిద్ధి, బుద్ధి. కడవల్లో నీళ్ల తెస్తే చెట్లకు నీళ్ల పోసే గణపతి, మోటకొడుతున్న రైతన్న విగ్రహం, అసెంబ్లీ ఆవరణలో సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ విగ్రహాలు తయారు చేశాడు. ఈ యేడు చిలిపి కృష్ణుడిని తల్లి యశోద తాడుతో కట్టేయగా, లాక్కుని వచ్చే విగ్రహం, యశోద వెన్న చిలికే విగ్రహం, గణపతి చదువుకునే విగ్రహాన్ని చేశాడు. ప్రతి యేటా నెల రోజుల ముందు నుంచే రాజమల్లు మట్టి, గడ్డి సేకరించి మట్టి గణపతులకు ప్రాణం పోస్తాడు.

మట్టి గణపతులే మేలు : రాజమల్లు



చిన్ననాటి నుంచి మట్టి గణపతులు తయారు చేయడం అలవాటు. 25ఏళ్లుగా విభిన్న రూపాల్లో విగ్రహాలను తయారీ చేసి ప్రతిష్టిస్తున్నా. వినూత్నంగా మట్టితో విభిన్నంగా తయారు చేస్తున్నప్పటికీ గుర్తింపు లభించడం లేదు.

సాధారణ కాన్పుల సంఖ్య పెంచాలి

● ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ అలీ

జగిత్యాల టౌన్ : గర్భిణిలకు కేసీఆర్ కిట్‌పై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పులు పెంచేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ అలీ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యాధికారులు, ఏంఈవోలు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలతో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ హాజరై మాట్లాడారు. శస్త్ర చికిత్సలు ఎక్కువగా అవుతున్నాయని తగ్గించేలా సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు. ఎంఆర్ టీకాల ప్రగతిలో వెనుకబడ్డామని 15రోజుల్లో టార్గెట్‌ను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుగంధిని, డీఈవో వెంకటేశ్వర్లు, ఉప వైద్యాధికారి జైపాల్‌రెడ్డి, డీఐవో సమియోద్దీన్, డీటీసీవో మల్లిఖార్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన జేసీ

వెల్గటూర్: మండలంలోని ముత్తునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఇన్‌చార్జి జేసీ ముషారఫ్ ఆలీ బుధవారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వసతులు, బోధన తీరు, మధ్యాహ్న భోజనం తదితర విషయాలపై ఆరా తీశారు. గ్రామం లోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలలో రికార్డులు సరిగా నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకటవ , రెండవ అంగన్‌వాడీ సెంటర్ల టీచర్లకు మెమోలు జారీ చేశారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జేసీ

ఆఖరి మజిలీకి ఆధునిక హంగులు

● హుజూరాబాద్‌లో రూ. కోటి 80లక్షలతో హిందూ శ్మశాన వాటిక సిద్ధం
● రెండెకరాల స్థలంలో నిర్మాణం ● 30న మంత్రి ఈటల చేతుల మీదుగా ప్రారంభం

హుజూరాబాద్: హుజూరాబాద్‌లో ఎవరైనా చనిపోతే చిలుక వాగు సమీపంలో దహన సంస్కారాలు చేసేవారు. ఇల్లు లేని వారు చనిపోతే వారి బాధలు వర్ణనాతీతం. ఇంటి యజమానులు ఒప్పుకోకపోవడంతో రోడ్డుపైనే మృతదేహాన్ని పెట్టి దహన సంస్కారాలు చేసేవారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ హిందూ శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కోటి 80 లక్షల రూపాయల నిధులు విడుదల చేశారు.



పూజా కార్యక్రమాల కోసం ప్రత్యేక గదులు

దహన సంస్కారాలు చేసిన అనంతరం కర్మ కార్యక్రమాలు చేసేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేశారు. కర్మ పూజలకు ప్రత్యేకంగా మండపం ఏర్పాటు చేశారు. ఈ మండపంలో ఒకే సారి నలుగురు కర్మ కార్యక్రమాలు చేసుకునేందుకు మండపాలు ఏర్పాటు చేశారు.

● అన్ని సౌకర్యాలు

హుజూరాబాద్‌లో నిర్మిస్తున్న శ్మశాన వాటికలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. హుజూరాబాద్ శివారులోని చిలుక వాగు సమీపంలో రెండెకరాల స్థలంలో శ్మశాన వాటికను నిర్మించారు. ఒకేసారి నాలుగు మృత దేహాలను దహనం చేసుకునేందుకు గద్దెల ఏర్పాటు, స్నానాలకు 16 బాత్‌రూంలు ఏర్పాటు చేశారు. చితా భస్మాన్ని భద్ర పరుచుకునేందుకు లాకర్ సౌకర్యం, అనాథ శవాల కోసం ప్రత్యేక హాల్ నిర్మాణం, దినకర్మ కోసం వెయ్యి మంది భోజనం వండేందుకు వంటశాల, డైనింగ్ హాల్ ఏర్పాటు, శ్మశాన వాటిక ముందు హరిచంద్ర, ధ్యాన శివుడి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రజలు కూర్చునేందుకు కుర్చీలు, గార్డెన్ ఉంది. శ్మశాన వాటిక చుట్టూ పూలమొక్కలను ఏర్పాటు చేశారు.

● ఇల్లు లేని వారి కోసం...

ఇల్లు లేని వారు చనిపోతే వారి కార్యక్రమాలు పూర్తయ్యేంత వరకు ఉండేందుకు ప్రత్యేక గదులను నిర్మించారు. పట్టణ జనాభా సుమారు 60వేలకు పైగా జనాభా ఉంది. ప్రతి రోజు ఒకరుఇద్దరు చనిపోతూ ఉంటారు. అద్దె ఇంట్లో ఉండేవారు తమ కార్యక్రమాలు చేసుకునేందుకు హిందూ శ్మశాన వాటికలోనే ఏర్పాట్లు చేశారు. మృతదేహాలను తరలించేందుకు రెండు వాహనాలు ఏర్పాటు చేశారు.


శ్మశాన వాటిక ముఖద్వారం


శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన గార్డెన్


నాటిన మొక్కలు

జిల్లాకే ఆదర్శం హుజూరాబాద్ శ్మశాన వాటిక...

వడ్లూరి విజయ్‌కుమార్, నగర పంచాయతీ చైర్మన్, హుజూరాబాద్

హుజూరాబాద్‌లో హిందూ శ్మశాన వాటిక ఏర్పాటు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు తాను స్వయంగా దగ్గరుండి శ్మశాన వాటికను నిర్మించాం. అన్ని హంగులతో ఈ శ్మశాన వాటికను నిర్మించి ఆహ్లాదాన్ని పంచేందుకు వివిధ రకాల పూల మొక్కలు, చెట్లను నాటాం. ఇల్లు లేని వారికి ఈ శ్మశాన వాటిక ఎంతో ఉపయోగపడుతుంది. శ్మశాన వాటిక ఎదుట ధ్యాన శివుడి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శ్మశాన వాటికను మంత్రి ఈటల రాజేందర్, స్పీకర్ మధుసూధనచారి సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. శ్మశాన వాటిక నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఈటల రాజేందర్‌కు కృతజ్ఞతలు.



నీరు తక్కువ సాగు ఎక్కువ

● 'తడపడం.. ఆరబెట్టడం'తో వరిలో అధిక దిగుబడులు
● వరిలో ఆధునిక యాజమాన్య పద్ధతి



ఇల్లంతకుంట: వరిపంటకు నీటి వినియోగం ఎక్కువ. వర్షాభావం వల్ల బావుల్లో భూగర్భజలాలు తగ్గిపోయినప్పుడు ఉత్పత్తిలో వ్యత్యాసం కనబడుతోంది. ఆధునిక వ్యవసాయ పద్ధతి అయిన 'తడపడం.. ఆరబెట్టడం' ద్వారా తక్కువ నీటితో సాగు విస్తీర్ణాన్ని పెంచవచ్చునని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 4వేల 250హెక్టార్ల విస్తీర్ణంలో వరిపంటను సాగుచేశారు. 'తడపడం ఆరబెట్టడం' పద్ధతిని వినియోగించినట్లయితే పంటలు ఎండిపోకుండా కాపాడవచ్చును.

సాధారణంగా నాటువేసిన దశ నుంచి చివరిపొట్ట దశ వరకు రెండు సెం.మీ నీరు మాత్రమే పొలంలో నిల్వ ఉంచాలి. కానీ చాలా మంది రైతులు 5సెం.మీ నీటి వరకు పంట పండే పొలంలో నీటిని నిల్వ ఉంచుతారు. దీని వల్ల నీరు వృథాకావడమే కాకుండా చీడపీడల బారిన పడే అవకాశం ఉంటుంది. ఈ సమస్యలను అధిగమించడానికి అంతర్జాతీయ పరిశోధన సంస్థ వారు సాగునీటి యాజమాన్యంలో 'తడపడం ఆరబెట్టడం' అనే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ పద్ధతిలో వరి పొలంలో నీరు ఉపరితలం నుంచి 5సెం.మీ లోతుకు పడిపోయిన తర్వాత నీటిని పెట్టడం, దాంతోపాటు ఒక ఎకరానికి 2సెం.మీ వరకు మాత్రమే నారుకు నీరు ఉండేలా నీరు పెట్టడానికి ఎంత సమయం పడుతుంది..? ఎన్ని లీటర్ల అవసరం అవుతుందో లెక్కిస్తారు.

'తడపడం.. ఆరబెట్టడం' అంటే..

ఈ విధానంలో వరిపొలంలోని నీటిమట్టాన్ని కొలుస్తారు. 30సెం.మీ కేసింగ్ పైప్‌నకు ఐదు సెం.మీ ఒక రంధ్రాన్ని చేసి ఆ రంధ్రాలు ఉన్నంత వరకు పైపును భూమిలో పాతిపెడతారు. వరిపొలంలో నీరు తగ్గినప్పుడు కేసింగ్ పైప్‌లో నీటిమట్టం తగ్గినట్టు కనిపిస్తుంది. ఈ పద్ధతిలో ఎన్నిరోజులకు నీరు పెడుతున్నాం, ఎంత సమయంలో త డుస్తుందో తెలుస్తుంది. ఈ విధానాన్నే 'తడపడం ఆర బెట్టడం' అంటారు. దీని ద్వారా నీటి వినియో గం సమర్ధవంతంగా జరగడ మే కాకుండా భూగర్భజలా లు పడిపోకుండా కాపాడుకోవచ్చు.



అధిక నీటితో చీడపీడలు వస్తాయి..

ఉమాపతి, వ్యవసాయాధికారి ఇల్లంతకుంట

వరిపొలంలో అధిక నీటిని ఉంచడం వల్ల చీడపీడలు ఆశిస్తాయి. భూమిని చదునుగా చేసి తర్వాత 'తడపడం ఆరబెట్టడం' చేయాలి. దీని వల్ల తక్కువ నీటితో సాగువిస్తీర్ణం పెరగడమే కాకుండా దిగుబడి ఎక్కువగా వచ్చి రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చును.



పార్వతీ పుత్ర.. పర్యావరణ మిత్ర

● కాలుష్య నిరోధానికి సింగరేణి సహకారం ● మట్టి విగ్రహాల తయారీ... ఉచితంగా పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ : బొగ్గును వెలికితీస్తూ జాతికి వెలుగులను ప్రసాదిస్తున్న సింగరేణి పర్యావరణ పరిరక్షణ లోనూ ముందు నిలుస్తోంది. మొక్కలు పెంచడం, ఇంధన వాడకం తగ్గించడం అంశాలపై ఉద్యోగుల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న సింగరేణి సంస్థ వినాయక చవితికి మట్టివినాయక ప్రతిమలే నెలకొల్పేలా విశేష కృషి చేస్తోంది. రామగుండం ఏరియా-2 యాజమాన్యం ఏనిమిదేళ్లుగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో వచ్చే అనర్థాలను తెలియజెపుతూ, మట్టి విగ్రహాలపై చైతన్యం పెరిగేలా ర్యాలీలు, కార్మికవాడల్లో విస్తృతప్రచారం చేపడుతోంది. 2011లోహైదరాబాద్ నుంచి మట్టి వినాయక ప్రతిమలను తెప్పించి స్థానిక మండపాల నిర్వాహలు కొనుగోలు చేసేలా ప్రోత్సహించారు. 2012 నుంచి స్థానికంగానే విగ్రహాలను తయారుచేసేందుకు ప్రతి ఏటా బెంగాల్‌కు చెందిన విగ్రహ తయారీ దారుల ను పిలిపించి, వారికి స్థానికంగా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తోంది. మరోవైపు ప్రజలను భాగస్వాములను చేసే కార్యక్రమాలు నిర్వహించిన కాలనీతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కేవలం మట్టి విగ్రహాలను మాత్రమే ప్రతిష్టిస్తున్నారు. ఇళ్లలోసైతం ప్రతిష్టించుకోవడానికి వీలుగా చిన్న మట్టి విగ్రహాలను తయారు చే యించి సింగరేణి సేవా సమితి ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇక్కడ తయారవుతున్న విగ్రహాలకు చాలా డిమాండ్ ఉంది. వేములవాడ, కోరుట్ల వంటి ప్రాంతాల నుంచి మండలపాల నిర్వాహకులు విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. రెండు నెలలుగా కోల్‌కత్తానుంచి వచ్చిన ఐదుగురు కళాకారులు 100 పెద్ద సైజు ప్రతిమలు, 1000 వరకు చిన్న ప్రతిమలను రూపొందించారు.

మట్టి, సహజసిద్ధమైన రంగులతోనే తయారుచేస్తాం

సుజయ్‌పాల్, విగ్రహాల తయారీదారుడు



వినాయక విగ్రహాను కేవలం మట్టి, గడ్డి, ఉనుక, కర్రలతో, సహజసిద్ధమైన వాటర్‌ప్రూఫ్ రంగులతో మాత్రమే తయారు చే స్తాం. వీటిని నీటిలో నిమ్మనం చేసినపుడు సులువుగా కలిసిపోతాయ. ఇప్పటి వరకు 110 పెద్ద విగ్రహాలను, తయారు చేశాం. రంగులు వేయడమే మిగిలింది. మరో 1000 వరకు చిన్న విగ్రహాలను తయారుచేయాల్సి ఉంది. ప్లాస్టర్‌ఆఫ్‌పారిస్ విగ్రహాల కంటే ఏ మాత్రం తీసిపోని రీతిలో మట్టివిగ్రహాలను తీర్చిదిద్దాం. ఫినిషింగ్ మట్టిని బెంగాల్ నుంచి తీసుకువచ్చాం.

మట్టి విగ్రహాలు ప్రతిష్టించేలా అవగాహన కల్పించాం


రాజారెడ్డి, ఆర్జీ-2 పర్యావరణ అధికారి



స్థానికంగా ఎక్కువగా కార్మికులే ఉండడంతో మండపాల నిర్వాహకులకు కేవలం మట్టి విగ్రహాలు ప్రతిష్టించేలా ప్రతి ఏడాది విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాం. మొదట్లో హైద్రాబాద్ నుంచి విగ్రహాలను తీసుకుచ్చాం. స్పందన రావడంతో స్థానికంగానే బెంగాల్ కళాకారులను రప్పించి విగ్రహాలను తయారు చేయిస్తున్నాం. మేం చేసిన ప్రయత్నానికి తోడు ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెరగడంతో మట్టి విగ్రహాలకు అనూహ్య స్పందన వస్తోంది. పెద్దపల్లి, మంచిర్యాల వంటి ప్రాంతాలనుంచి మట్టివిగ్రహాలు కావాలని మమ్మల్ని సంప్రదిస్తున్నారు.

పర్యావరణ హితమే మన సంస్కృతి

జగన్నాథాచార్యులు, అర్చకులు



పర్యావరణహితం భారతీయ సంస్కృతిలో భాగం. మన పండుగలు, ఉత్సవాల పరమార్థం సమాజహితాన్ని కాంక్షించేవి. కానీ వాటి పరమార్థాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలి. మన ఉత్సవాలు ప్రకృతికి మేలే చేసేలా ఉండాలి. చెట్టు, పుట్ట, జీవరాశులని పూజించడం మన భారతీయ జీవన విధానం. ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించడం శ్రేయస్కరం. ప్రభుత్వాలు కూడా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది.

ఏటా ఎదురు చూపులే..!

● మరమ్మతులకు నోచుకోని కాలువలు ● చివరి భూములకు అందని నీరు ● ఎస్సారెస్పీ కాలువల మరమ్మతుల కోసం రూ.890 కోట్లు మంజూరు

ఆంధ్రజ్యోతి. జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలు రూపం కోల్పోయాయి. అనేక మలుపులు, కొండలు, గుట్టల మధ్య నుంచి వెళ్తున్న కాలువలు పగుళ్లు చూపాయి. మరమ్మ తులు లేక ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందడం లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ మొదటి దశ కింద ని జామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని 9,68,640 ఎకరాలకు సాగునీరు అందాలి. రామగుండం ఎన్‌టీపీసీ అవసరాలకు 7.90 టీఎంసీలు, మంచి నీటి అవసరాల కోసం 5.50 టీఎంసీలు అందించాల్సి ఉంటుంది. మంచినీటి అవసరా లకు ఉపయోగపడుతున్నా పంటలకు మాత్రం పూర్తిస్థాయిలో అందడం లేదు.

శిథిలమైపోయిన కాలువలు

అక్కడక్కడా ప్రధాన కాలువలు, ఉప కాలువల మరమ్మతు లేకపోవడంతో ప్రాజెక్ట్‌లో నీరు ఉన్నా చివరి భూములకు అందడం లేదు. జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, మేడిపల్లి, పెగడపల్లి, మల్యాల, జగిత్యాలలో చాలా చోట్ల కాలువలు పగుళ్లు చూపాయి. మల్యాల మండలం మానాల వద్ద గండి పడగా, తాత్కాలికంగా అధికారులు పూతలు పూసి వదిలేయడంతో ఏడాది క్రితం పెద్ద ప్రమాదం జరిగింది. మూడు గ్రామాల్లో పంట నష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగింది. చొప్పదండి, పెద్దపల్లి, మంథని ప్రాంతాల్లో కూడా కాలువలు పగుళ్లు చూపి, ఆనవాళ్లు కోల్పోయాయి. కాకతీయ కాలువ ద్వారా 9300 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు నిర్ణయిం చినా ఇప్పటికీ లక్ష్యం చేరలేదు. మెట్‌పల్లి, మేడిపల్లి, మల్యాల, కొత్తపెల్లి సమీపంలో ప్రధాన కాలువలకు గండ్లు పడ్డాయి. ఇప్పుడు 7 వేల నుంచి 8 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే సరఫరా అవుతోంది. ప్రాజెక్టు నుంచి 9300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే జగిత్యాల వచ్చేవరకు 8500 క్యూసెక్కులకు చేరుకుంటుంది. ఎల్‌ఎండీకి వచ్చేసరికి 7 వేల క్యూసెక్కులకు చేరుకుంటుంది. కాలువలు బలహీనంగా ఉండటం వల్ల పూర్తిస్థాయిలో నీరు విడుదల చేస్తే గండ్లు పడే ప్రమాదం ఉంది.

మరమ్మతుల కోసం రూ.890 కోట్లు మంజూరు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో కాకతీయ కాలువ కింద 5,36,328 ఎకరాల ఆయకట్టు ఉంది. డిస్ట్రిబ్యూటరీ-5 నుంచి డిస్ట్రిబ్యూటరీ-83 ఎ వరకు జగిత్యాల జిల్లాలో, డిస్ట్రిబ్యూటరీ-94 వరకు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో సాగునీరు అందుతోంది. చాలా చోట్ల డిస్ట్రిబ్యూటరీ కాలువలు పగుళ్లు చూపాయి. చాలా ఏళ్ల నుంచి ఇవి మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఇటీవల ప్రభుత్వం కాలువల మరమ్మతు కోసం 0 నుంచి 284 కి.మీ. వరకు ఉన్న కాకతీయ ప్రధాన కాలువతో పాటు డిస్ట్రబ్యూటరీల మరమ్మతుకు రూ.890 కోట్లు విడుదల చేసింది.

సిబ్బంది లేక కొరవడుతున్న పర్యవేక్షణ

సిబ్బంది లేక పోవడంతో కాలువపై పర్యవేక్షణ లేకుండా పోయింది. 1963లో ప్రాజెక్టల నిర్మాణం చేపట్టినప్పటికీ 1985 నుంచి ఉద్యోగ నియామకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. గత కొద్ది రోజుల నుంచి ప్రభుత్వం నియామకాలను నిలిపివేసింది. ప్రతియేటా ఉద్యోగులు పదవీ విరమణ పొందుతుండగా, ఉన్న అధికారులు, సిబ్బందిపై పనిభారం పెరిగింది. ఏఈ, డీఈల రిక్రూట్‌మెంట్ కొంత మేరకు జరుగుతున్నా గ్రామ స్థాయిలో పర్యవేక్షించే లష్కర్‌లు, వర్క్ ఇన్‌స్పెక్టర్ల భర్తీ పూర్తిగా నిలిచిపోయింది. ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో లష్కర్‌ల నియామకం జరుగగా, ఆ తర్వాత లేకపోవడంతో ఇప్పుడు ఉన్నతాధికారులే కాలువల వెంట వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.


మేడిపల్లి సమీపంలో కాలువకు పడిన గండి

25.29 టీఎంసీలకు చేరిన నీటిమట్టం

ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లోకి నీరు వస్తోంది. బుధవారం ఉదయం 6 గంటలకు 27,405 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో నీటిమట్టం 24.785 టీఎంసీ (1067.70 అడుగులు)లుగా నమోదైంది. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇన్‌ఫ్లో 7,882 క్యూ సెక్కులకు పడిపోయింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత మళ్లీ కాస్త వరద నీరు పెరుగుతూ రాగా, సాయంత్రం 6 గంటలకు 16,336 క్యూసెక్కులకు చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 90.31 టీఎంసీ(1091 అడుగులు)లు కాగా, బుధవారం సాయంత్రం వరకు 25.292 టీఎంసీ(1068 అడుగులు)లకు చేరుకుంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 39.953 టీఎంసీ(1075.10 అడుగులు)లుగా ఉంది.

ఉద్యోగుల కొరత ఇబ్బందిగా మారింది..: రాజేశ్వర్ రెడ్డి, ఈఈ, ఎస్సారెస్పీ



ఉద్యోగుల కొరత వల్ల కాలువల పర్యవేక్షణ ఇబ్బందిగా మారింది. ఆయకట్టు చివరి భూములకు నీరందాలంటే ఎప్పటికప్పుడు సిబ్బంది పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఔట్ సోర్సింగ్‌లో నైనా వర్క్ ఇన్‌స్పెక్టర్లు, లష్కర్లను నియమిస్తే పూర్తి స్థాయిలో రైతులకు నీరందే అవకాశం ఉంటుంది.

కాలువల మరమ్మతు పనులు చేపట్టాలి..: అయిలవేణి గంగాధర్, తాటిపెల్లి,జగిత్యాల మండలం



కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల చేస్తున్నప్పటికీ కాలువలు చెడిపోయి పూర్తిస్థాయిలో నీరు అందడం లేదు. ప్రభుత్వం పునరుజ్జీవం పేరిట ఎత్తిపోతల పథకాలు చేపడుతున్నప్పటికీ కాలువల మరమ్మతుపై దృష్టి పెట్టాలి. పూర్తిస్థాయి నాణ్యతతో ఉప కాలువలను మరమ్మతు చేస్తే రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుంది.

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..



ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.

ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కిన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?


నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను

జాలులో ఉన్నా కానీ జూన్‌లో లేను

గుడిలో ఉన్నా కానీ బడిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

చెప్పగలరా? : నాలుక

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

రేపే బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

తారకరామా - కాచిగూడ 10.45,2.15,5.45,9.15

సత్యం - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45

ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.15,10.30,12.45,4.00, 6.45, 10.15 బిగ్‌స్క్రీన్: 9.00,7.30PM

PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్

PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్

PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట

PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి

INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్

INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ

AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్

SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్

Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి

Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి

Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్

TIVOLI 10.00,1.25,4.10,7.20,10.45

Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి

మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్

ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30

ASIAN LAXMIKALA CINEPRIDE ఎ/సి - 2.15,6.00,9.45

ASIAN MULTIPLEX 9.50,1.15,4.05,7.15,10.45

ASIAN 10.00,1.25,4.10,7.10,10.30

ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35

ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15

KVK MULTIPLEX ఎల్.బి.నగర్ - 9.45,1.10,7.00,10.30

ASIAN చింతల్ - 10.45,5.45,9.30

ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ప్రతిమ ఎ/సి - కరీంనగర్

ఎస్2 సినిమాస్ - వరంగల్

వైజయంతి ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.15,9.15

గొప్ప ప్రారంభ చిత్రం Fully Renovated with 2K Projection

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30AM

సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15

BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15

విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30

శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00

INDIRA CINEMAS **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

MUKTA **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

జ్యోతి ఎ/సి - ఐడిఎబొల్లారం 11.00,2.00,6.00,9.00

రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

నటరాజ్ - ఆదిలాబాద్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్
రాజా ఎ/సి - కారీంనగర్
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట

సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి

సీతరామా ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర
గంగినేని ఎ/సి - మెదక్
సితారా ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్

యాదగిరి ఎ/సి - గజ్వేల్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్
శ్రీరామా - నాగర్‌కర్నూల్
మనోహర్ - నారాయణ్‌పేట్

శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారధి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా
రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి

బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
దేవి 70 ఎ/సి - వరంగల్
స్వర్ణ కళామందిర్ - జనగాం
భవాని ఎ/సి - ఖాజీపేట్
రాంరాజ్ - నర్సంపేట్

ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామా - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి

KFC ENTERTAINMENT

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.15,10.00,10.40,1.00,4.00,7.00,10.30
తమిళ్: 10.45,1.15,7.15, బిగ్ స్క్రీన్: 9.15PM
PVR మాదాపూర్ 10.20,11.35,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ 10.15,1.00,7.25,11.00
PVR పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.30
PVR 10.00,11.05,1.10,1.40,4.20,5.10,7.30,10.40, తమిళ్: 4.00PM
INOX బంజారాహిల్స్ 10.00,11.15,12.45,4.10,6.50,10.10
INOX 10.20,12.40,3.40,4.45,6.40,10.20
Cinemax AMEERPET అమీర్‌పేట్ 10.40,1.40,4.20,7.50,10.40
Cinemax SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40,10.40

Cinépolis 10.20,4.30,10.40, తమిళ్: 1.25,7.35
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,5.25
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,8.00
TIVOLI సికింద్రాబాద్ 10.40,1.30,4.25,7.25
Cine Planet - కొంపల్లి 10.30,1.20,7.40,10.20
దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,10.20
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25
- మూసాపేట్ 11.00,2.45,6.45
ASIAN - కూకట్‌పల్లి 10.40,4.35,7.35,10.20

ASIAN - అత్తాపూర్ 10.30,1.25,4.35,7.00,10.30
ASIAN RADHIKA రాధికా - కాప్రా 10.50,4.30,10.30
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15
ASIAN ఎ/సి - చింతల్ 11.30,6.30,9.30
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.10,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.35,4.35,10.30
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- వరంగల్ 11.30,3.00,6.30,9.30

MULTIPLEX RVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.45AM, 7.30PM
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

ఒక్క రోజు మాత్రమే:
సత్యం - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

కిషోర్ 70 ఎ/సి - సూర్యాపేట్
కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర ఎ/సి - నల్గొండ
మనోజ్ ఎ/సి - దేవరకొండ
సాయికృష్ణ ఎ/సి - కోదాడ
శాంతి ఎ/సి - కామారెడ్డి

కెజెఆర్ ఎ/సి - భువనగిరి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
సాయికృష్ణ ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు పిక్చర్ల ప్యాలెస్ - చర్ల

వెంకటేశ్వర - తొర్రూర్
సినీమ్యాక్స్ - జహీరాబాద్
శ్రీనివాస ఎ/సి - తాండూర్
అశోకా - నిజామాబాద్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్

రాజశ్రీ ఎ/సి - రాయకల్
పద్మనాభ - రాయచూర్
శివే 70 ఎ/సి - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి

రేపే బ్రహ్మాండమైన విడుదల



వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15

INDRA రామకృష్ణ ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

PRASADS 10.00,3.15,5.45,11.00
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX 10.00,12.50,7.25,10.30
INOX 10.00,12.45,7.45,10.30
Cinemax AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Cinemax SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI సికింద్రాబాద్ - 11.00,7.40,10.30
Cine Planet కొంపల్లి - 1.40,10.30

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN ఉప్పల్ - 1.50,7.40PM
మూసాపేట్ - 6.20PM
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN అత్తాపూర్ - 10.30,7.45PM
ASIAN RADHIKA ఎ/సి -కాప్రా - 10.45PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown మియాపూర్ - 11.30,9.15PM
MULTIPLEX RVK ఎల్.బి.నగర్ - 4.45PM
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా 70 ఎంఎం ఎ/సి - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
శ్రీసాయిరాజా ఎ/సి - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్సోమ్నియా ఎ/సి - ఖైరతాబాద్ 12.00,7.00,10.00
యాకుత్ మహల్ ఎ/సి - యాకుత్‌పుర 11.00,2.00,6.00,9.00

ఎస్2 సినీమాస్ - వరంగల్
శ్రీగణేష్ - ఆదిలాబాద్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ

మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ
ముక్తా ఎ2 - గుల్బర్గ
ఎస్ఎన్‌టి - రాయచూర్

అమర్ ఎ/సి - భల్కి
అమర్ ఎ/సి - గంగావతి
వెంకటేశ్వర - భసవకళ్యాణి

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.00,2.30,5.00,10.45
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20

సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM

సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరజ్ సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00


అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemax AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemax SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00



భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’విజేత?

1. **2017కి గాను ‘మాలతి చందూర్’ సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?**
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. **కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు ‘మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017’కి ఎంపికైన ఇండో అమెరికన్?**
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహార్

3. **ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?**
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. **షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన ‘అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ’ నివేదికలో తొలిస్థానం పొందింది?**
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. **2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?**
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. **‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’ పురుషుల సింగల్స్ విజేత?**
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వొనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. **ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. **ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై ‘మూడ్ ఆఫ్ ద నేషన్’ పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?**
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. **మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. **ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?**
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

11. **తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. **2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?**
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే ‘వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017’కి ఎంపికైనది?**
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. **2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. **‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017’కి ఆతిథ్యమిస్తున్న నగరం?**
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. **ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని ‘సద్భావన దివస్’గా నిర్వహిస్తారు?**
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. **భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన ‘నావికా సాగర్ పరిక్రమ’ ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?**
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం ‘సాంస్కృతిక రథాన్ని’ ఎక్కడి నుంచి గ్రహించారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. **‘నికోలాయ్ కుడ్‌షెవ్’ ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?**
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. **భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. **పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?**
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. **2017కిగాను ‘స్పానిష్ సూపర్ కప్’ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. **2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని ‘పోలియో రహిత దేశం’గా ప్రకటించింది?**
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. **‘అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018’కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?**
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. **భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)**
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. **భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?**
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. **హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?**
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. **ఇటీవల విడుదలైన ‘ఇండియా ఎట్ 70; స్నాఫ్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్’ పుస్తక రచయిత?**
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. **మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ‘నమో యువ రోజ్‌గార్ కేంద్ర’ ప్రధాన ఉద్దేశం?**
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. **2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?**
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. **కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ ‘ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్’ ఏ రాష్ట్రానికి చెందింది?**
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. **‘ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్’ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?**
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. **శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?**
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. **ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?**
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. **స్కూల్ టీచర్ల కోసం ‘మేఘశాల’ అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. **2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. **2017కిగాను ‘ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. **2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న’కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝారియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. **దేవేంద్రతోపాటు 2017కిగాను ‘ఖేల్‌రత్న’ పొందిన మరో క్రీడాకారుడు?**
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. **2017కిగాను ‘ధ్యాన్‌చంద్’ అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?**
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. **2017కిగాను ‘ద్రోణాచార్య’ అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?**
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. **2017కిగాను ‘అర్జున’ అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?**
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి
2) ఎ	8) డి	14) ఎ
3) డి	9) బి	15) బి
4) ఎ	10) ఎ	16) బి
5) సి	11) ఎ	17) ఎ
6) బి	12) ఎ	18) బి

19) ఎ	27) ఎ	35) సి
20) సి	28) బి	36) బి
21) డి	29) బి	37) డి
22) ఎ	30) ఎ	38) సి
23) సి	31) బి	39) బి
24) బి	32) సి	40) ఎ
25) డి	33) డి	41) డి
26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్‌ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్‌ఎల్‌బి/ ఎల్‌ఎల్‌ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: w w

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్‌ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: w w

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్
2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్
3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్
4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922
5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ
6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్
7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం
8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం
9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్
10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి
11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో
13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942
15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా
16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్
17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు
18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి
19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా
20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు
21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్
22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్
24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి
25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా
26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు
27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు
28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం
29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి
30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946
31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌడక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు
32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌడక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ
33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ
34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18
35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షానవాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ
36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19

మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌కు

రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి



అవార్డు అందుకుంటున్న శ్రీధర్

జగిత్యాల టౌన్: తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్ట్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జగిత్యాలకు చెందిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ పిట్టల శ్రీధర్ ద్వితీయ బహుమతి పొందారు. హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో స్పీకర్ మధుసూదనాచారి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఐజేయూ సెక్రటరీ జనరల్ దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజేఐజేయూ ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాలను సాధించాలి

కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. బుధవారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో హరితహారం కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటరింగ్, మొక్కల సంరక్షణలో హరిత రక్షణ దళాలను భాగస్వామ్యం చేయాలన్నారు. డంపింగ్ యార్డుకు చెత్త చేరవేతకు గ్రామ పంచాయతీలకు ట్రై సైకిల్ సరఫరా చేశామని, ట్రై సైకిల్‌కు ఒకరిని కేటాయించామని తెలిపారు. వంద పని దినాలు కల్పించాలని ఆదేశించామని, దీనిపై నివేదిక సమర్పించాలని అన్నారు. గ్రామాల్లో డంపింగ్ యార్డులు, వైకుంఠధామాల పరిస్థితిపై నివేదిక అందజేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, చెల్లింపుల బకాయిల వివరాలు సమర్పించాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు ర్యాండమ్‌గా గ్రామ తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేయాలన్నారు. తనిఖీలో గుర్తించిన లోపాలు, తనిఖీ నివేదికను సమర్పించాలన్నారు. ప్రతీ 15 రోజులకు గ్రామ తనిఖీలో గుర్తించిన సమస్యలు, లోపాలు, చర్యలపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. గ్రామ తనిఖీల విషయమై కలెక్టరేట్‌లో సెల్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామ తనిఖీల్లో ద్వారా ఆయా సంస్థల పని తీరులో మార్పు రావాలని, గ్రామాలకు ప్రయోజనం చేకూరాలని అన్నారు ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, జిల్లా రెవెన్యూ అధికారి టి.శ్యాంప్రకాశ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అరుణశ్రీ, జిల్లా అటవీ అదికారి రమష్, జగిత్యాల బల్దియా కమిషనర్ సంపత్, జిల్లా ఉద్యాన వనాధికారి ప్రతాప్ సింగ్, జగిత్యాల సీడీపీవో అరవింద తదితరులు పాల్గొన్నారు.

క్రిభ్‌కోలో తెలంగాణ మార్క్‌ఫెడ్‌కు

సభ్యత్వం ఇవ్వాలి

- మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి
- ఢిల్లీలో క్రిబ్‌కో ఎండీ సాంబశివరావుకు వినతి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: క్రిబ్‌కోలో తెలంగాణ మార్క్‌ఫెడ్‌కు సభ్యత్వం ఇవ్వాలని తెలంగాణ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి కోరారు. బుధవారం ఢిల్లీలో ఉన్న క్రిబ్‌కో ఎండీ ఎన్.సాంబశివ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల సరఫరాలో క్రిబ్ కో కంపెనీ చేస్తున్న కృషిని అభినందించారు. క్రిబ్ కోలో మార్క్‌ఫెడ్ షేర్లు రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు రావాల్సిన వాటా ఇప్పటివరకు రాలేదన్నారు. వెంటనే మార్క్‌ఫెడ్‌కు రావాల్సిన షేర్లను బదలాయించాలని విజ్ఞప్తి చేశారు. ఖచ్చితమైన తూకంతో నాణ్యత కలిగిన ఎరువులను సకాలంలో అందించాలన్నారు. రైతుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్న బ్లాక్ మార్కెట్‌ను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు మంత్రి జోగు రామన్న రాక


మల్లాపూర్: మండలంలో గురువారం చేపట్టనున్న రెండు లక్షల మొక్కలు నాటే కార్యక్రమానికి అటవీ శాఖ మంత్రి జోగు రామన్న రానున్నట్లు టీఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలిపాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో లక్ష, వీవీరావుపేటలో లక్ష చొప్పున మొక్కలు నాటనున్నట్లు పేర్కొన్నాయి. కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపీ కవిత, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జిల్లా స్థాయి అధికారులు హాజరుకానున్నట్లు తెలిపాయి.

ఖిలాఫత్ దివస్‌ను

విజయవంతం చేయాలి

గొల్లపల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌లో భాగంగా సెప్టెంబరు ఒకటో తేదీన నిర్వహించే ఖిలాఫత్ దివస్‌ను విజయవంతం చేయాలని టీఎస్‌పీటీఏ జిల్లా అధ్యక్షుడు మంతెన కౌశిక్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం గొల్లపల్లి మండలం ఆత్మకూర్, దమ్మన్నపేట, రాజోల్లపల్లె, భీంరాజ్ పల్లె పీఎస్ పాఠశాలల్లో టీఎస్‌పీటీఏ ఆధ్వర్యంలో సీపీఎస్ ఉద్యోగుల సమీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎస్ ఉద్యోగులు సామూహిక సెలవ్ పెట్టి నిరసన తెలపాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించే వరకు ప్రభుత్వాలతో పోరాడాలని పిలుపునిచ్చారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే సీపీఎస్ ఉద్యోగులు ఓపీఎస్ విధానం అమలయ్యేలా ఒత్తిడి పెంచడానికి ఖిలాఫత్ దివస్‌ను చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీవీ సత్యం, శ్రీగిరి శ్యామ్ సుందర్, వైద్య భూమన్న, పీ. వెంకటేష్, వై. రమేష్ తదితర సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

● కమ్ముకున్న కారు మబ్బులు



జగిత్యాల పట్టణాన్ని బుధవారం కారుమేఘాలు కమ్మేశాయి. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో పట్టణంలో వాతావరణం మేఘావృతమైంది. 6 గంటలకు కూడా అలాగే ఉండడంతో విద్యుద్దీపాల మధ్య మేఘాలు కనువిందు చేశాయి.

–ఆంధ్రజ్యోతి, జగిత్యాల